17
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
29 బుధవారం, మే 2024 పేజీలు: 08

## కౌంటింగ్‌కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జిల్లా ఎన్నికల అధికారి విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్: పటిష్టమైన భద్రతా బలగాల మధ్య కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్‌తో కలిసి పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎంలను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను 7లో

## పేరు మినరల్.. నీరంతా కెమికల్

**తాగేవి... మినరల్ వాటర్ కాదు గలీజ్ నీళ్లు - మాఫియా ముఠాల నీళ్లదందా**

**వడపోత నీటికే మినరల్ ముసుగు - బి.ఎస్.ఐ అనుమతి లేకుండా విక్రయం**

**రూ. కోట్లలో నడుస్తున్న వ్యాపారం - మినరల్ వాటర్ పేరుతో దందా**



మైలవరం మేజర్‌న్యూస్ : మీ ఇంటికి వచ్చి వేసిన వాటర్ బాటిల్‌లోని మినరల్ వాటరేనా..! ఎందుకైనా మంచిది తాగే ముందు ఒకసారి చెక్ చేసుకోండి. మినరల్స్ మిక్స్ చేయకపోయినా పర్వాలేదు మంచినీళ్లు అయితే బాగుండు అని ప్రార్థించండి. జమ్మలమడుగు నియోజకవర్గంలోని అన్ని మండలాలైన ముద్దనూరు. పెద్దముడియం, జమ్మలమడుగు, కొండాపురం, ఎర్రగుంట్ల, మైలవరం, ప్రాంతాలలో వాటర్ దందా దర్జాగా సాగుతుంది. మూడు పువ్వులు - ఆరు కాయలుగా మినరల్ వ్యాపారం విస్తరిస్తుంది. మినరల్ వాటర్ పేరుతో జనం జేబుకు చిల్లు కొట్టడమే కాదు...మంచినీరు సరఫరా చేయకుండా ఒళ్ళు కూడా గుళ్ళ చేస్తున్నారు. నియోజకవర్గంలోని నీళ్లతో ప్రజల గొంతు ఎండిపోతుంటే వాటర్ మాఫియాకు మాత్రం కాసులో పంట పండుతుంది. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వాటర్ ప్లాంట్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిర్వాహకులు ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదు. అపరిశుభ్రమైన నీటిని అధిక ధరకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. 20 రూపాయల వాటర్, 40 రూపాయలకు అమ్ముతున్నారు. ప్రజలకు ప్రాణాలను నిలబెట్టే నీటితో అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఎండలు మండుతున్న వేల మినరల్ వాటర్ మాఫియా కోరలు సాచింది. కెమికల్ వాటర్‌కి మినరల్ ముసుగు వేసి ఏదేచ్ఛంగా అమ్మకాలు సాగిస్తుంది. వాటర్ ప్లాంట్‌లో కొన్ని చట్టబద్ధంగా అనుమతి ఉన్న ప్లాంట్లు కొన్ని అయితే, ఈ ఎండాకాలంలో అక్రమంగా వెలిసిన ప్లాంట్లో 100లోనే ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. కేవలం వడగట్టిన నీటిని క్యాన్ లలో పోసి అమ్ముతుంటే మినరల్ వాటరేనని 4లో




**మొదలైన ప్రవేట్ ఫీజుల దోపిడి - ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు**

**ఎల్కేజీ నుండే కలెక్టర్‌ను చేస్తామంటూ కథలు - వివిధ రకాల కోర్సుల పేరుతో నిలువ దోపిడి**

**ప్రభుత్వ నిబంధనలు గాలికి - మామూళ్ల మత్తులో అధికారులు**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ : పగలే చుక్కలు చూపించడం అంటే ఏంటో తెలుసా ఒక్కసారి మీ పిల్లలను ప్రైవేటు స్కూల్లో చేర్పించాలని తీసుకువెళ్తే వారే ప్రత్యక్షంగా చూపిస్తారు. ఎల్కేజీ పిల్లాడికి కూడా మా స్కూల్లో జాయిన్ చేపిస్తే ఫ్యూచర్లో ఐఏఎస్ ఎలా అవుతాడో కూడా కళ్ళకి కట్టినట్లు కథలు చెప్పి తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉపాధ్యాయులు ఉన్నా, చాలామంది తల్లిదండ్రులు ఎటువంటి అనుభవం లేని ప్రైవేట్ ఉపాధ్యాయుల దగ్గర తమ పిల్లలను చేర్పించేందుకు మొగ్గుచూపుతున్నారు. అంటే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు చేస్తున్న జిమ్మిక్కులు అన్నీ ఇన్ని కావు. మా పాఠశాలలో చదివిన వారికి అన్ని ర్యాంకులు వచ్చాయి ఇన్ని ర్యాంకులు వచ్చాయని చెప్పడం, అడ్డమైన కోర్సులు చెప్పి తల్లిదండ్రుల దగ్గర భారీగా వసూలు చేయడం, కనీసం పిల్లలకు విశాలమైన గదులు, ఆట స్థలాలు లేకుండా జైలు లాంటి భవనాలలో స్కూలు నడపడం, పరిమితికి మించి పాఠశాల బస్సులలో విద్యార్థులను తరలించడం, ఇలా ఒకటి కాదు రెండు కాదు ప్రైవేటు పాఠశాలల అరాచకాలు అన్నీ ఇన్ని కావు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు ఒక నిబంధన పెట్టి, తరగతిని బట్టి ఇంతే ఫీజు వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చినా అవి ఎక్కడ కూడా అమలు కాలేదు. మరి అమలు చేయాల్సిన అధికారులు మాత్రం ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతూ వచ్చిన కాడికి మామూలు దండుకుంటూ ఎంచక్కా నిబంధనలను తుంగలో తొక్కిన , దోపిడీకి గురయ్యేది ప్రజలే కాబట్టి మనకెందుకులే అని మిన్నకుంటున్నారు. 4లో

## నైరుతి రుతుపవనాలపైనే ఆశలు..!

### అదునులో కురిసే వర్షాలతోనే ప్రయోజనం

### గత ఏడాది కరువు పరిస్థితులు - రైతును వెంటాడుతున్న కష్టాలు



రాజుపాళెం,మేజర్ న్యూస్: గత ఏడాది వర్షాలు లేక కరువు పరిస్థితులు రైతులను వెంటాడుతున్నాయి. కొంత భూభాగానికి సాగునీరు అందిందే తప్ప మిగతా ప్రాంతమంతా రైతులు బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. పంట పండితే తప్ప రైతు కుటుంబాలు ముందుకు వెళ్ళని పరిస్థితులు ఉన్నాయి. అలాంటి ఇబ్బందుల్లో మళ్లీ పంట సాగు చేయాలంటే చేతిలో చిల్లిగవ్వ లేక మునుముందు అదును బట్టి వర్షాలు ఎలా పడతాయో అనే ఆందోళనలు రైతులను పట్టిపీడిస్తున్నాయి. ఒక ఏడు అధిక వర్షాలు మరో ఏడాది వర్షాలు కురువక పకృతి రైతన్నలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ఎన్ని కష్టాలు ఎదురైనా మే నెలలో కురిసిన ఓ మాదిరి వర్షాలకు ఇప్పటికే చాలామంది రైతులు లోతైన దుక్కులు సేద్యం పనులు పశువుల పేడను పొలాలకు తరలించే పనుల్లో బిజీగా ఉన్నారు.జూన్ నెలలో వచ్చే నైరుతి రుతుపవనాల పైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ పంట సాగుకు ఇబ్బందులు లేకుండా ఉంటుంది.ఈ ఏడాది మంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు కూడా అంచనా వేస్తున్నారు ఎక్కువగా సాగునీరు కన్నా వర్షాలపైనే రైతులు ఆధారపడి ఉన్నారు..ఈ ప్రాంతంలో చాపాడు కేసి కాలువ, మైలవరం రిజర్వాయర్ ఆయకట్టు ఉంది.కొద్ది గ్రామాలకు కుందూనది నీటి వనరుగా పంటలు సాగు చేసుకుంటారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ఇక్కడ సాగునీరు అందుతుంది. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు కష్టాలు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులకు సాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ ప్రాంతంలో అన్ని రకాల పంటలను సాగు చేస్తారు ఖరీఫ్ లో విస్తారంగా పత్తి పంటను ఎక్కువగా పండిస్తారు ఈ పంట సాగు లోనే రైతులకు ఎక్కువగా అనుభవం ఉంది అందు కు తగినట్లుగా వర్షాలు కురిస్తేనే ఈ పంట సాగులో అనుకున్న మేర దిగబ డులు అందుతాయి ఖరీఫ్ రబీకి మధ్యలో మినుము,నువ్వులు,జొన్న 4లో

## ఎన్టీఆర్ జన్మదినం.. ఆంధ్రులకు పర్వదినం...

**కౌంటింగ్ వరకు సంయమనం పాటించండి**

**టిడిపి వారిపై దాడులు జరుగుతున్న పట్టించుకోని పోలీసులు**

**మార్పు కోసం ఓటుతో సమాధానం**

**మీడియా సమావేశంలో రాముడు**



రాయచోటి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ జన్మదినం ఆంధ్రరాష్ట్ర తెలుగు జాతి ప్రజలకు పర్వదినం అని రాయచోటి నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ ఢిల్లీ పాలకుల తలలు వంచి ఆంధ్రప్రదేశ్లో నేనున్నా అంటూ పేదల పక్షాన నిలబడి టిడిపి అధికారంలోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడు కడుపు నిండా అన్నం తినుతున్నాడు అంటే ఆ నాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే అని గుర్తు చేశారు. 1982 మార్చి 29వ తేదిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినట్లు ఆయన తెలిపారు. 7లో

# ఋతుస్రావ పరిశుభ్రతపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలి



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఖాజీపేట- 1 అంగన్వాడీ కేంద్రంలో ఖాజీపేట పుర వీదుల్లో ఋతు స్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ నాగరాజు ఆదేశాలను అనుసరించి మంగ్లవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ ముబీన్ ఆధ్వర్యం లో అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. ముబీన్ మాట్లాడుతూ ఋతుస్రావ పరిశుభ్రతపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఋతుక్రమం – ఆరోగ్యం పరిశుభ్రత నిశాబ్ధా న్ని ఛేదిద్దాం అంటూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలను ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ ఋతుస్రావానికి కారణాలు, సాధారణ లక్షణాలు అసాధారణ లక్షణాలు ఈ సందర్భంగా ఎదుర్కొనే ఇబ్బందులు వాటి నివారణ, పాటించవలసిన పరిశుభ్రతా విధానాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఆశ నోడల్ ఆఫీసర్. అరుణ కుమారి, సూపెర్వైసోర్ శోభన్ బాబు, కృష్ణ ప్రియ, సూపెర్వైసోర్, శ్రీదేవి, భారతి,రమాదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. ఇందిర, మౌలిక, సంతమ్మ, వెంకట సుబ్బమ్మ, సునీత, శివనగామణి, పకృతమ్మ ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది కిశోర బాలికలు మహిళలు పాల్గొన్నారు.

# రుతుక్రమం పరిశుభ్రత పై అవగాహన



పెండ్లిమర్రి మేజర్ న్యూస్,: పెండ్లిమర్రి మండలం పరిధిలో ఐసిడిఎస్ సిబ్బంది మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం రుతు క్రమం – పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సమీరా భాను మాట్లాడుతూ రుతుస్రావం అనేది ఒక సాధారణ ప్రక్రియ అని ఈ విషయంలో సిగ్గుపడాల్సిన అవసరం లేదన్నారు. కిశోర బాలికల అందరూ ప్రతిరోజు స్నానం చేయడం, బట్టకు బదులుగా సానిటరీ నాప్కిన్స్ వాడాలని సూచించారు. బహిష్టు సమయంలో విశ్రాంతి, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ అంగన్వాడిలో ఇచ్చే ఐరన్, మాత్రలు, పౌష్టికాహారాన్ని అందరూ తప్పకుండా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటాక్ కన్వీనర్ చిన్నపరెడ్డికి సత్కారం



కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్ గా లయన్ కె. చిన్నప రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది గడచిన సందర్భంగా మంగళవారం స్థానిక మానస ఇన్‌లో సంస్థ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. సంవత్సర కాలంలో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఒక ఏడాది లోనే సభ్యత్వాలను 200కు పెంచడం, రాజంపేటలో 25 మంది సభ్యులతో కొత్త చాప్టర్ ఏర్పాటు చేయనుం డడం, మన చరిత మాసపత్రికను విడుదల చేయనుండడం, దర్శిని పేరిట జిల్లాలోని 120 దర్శనీయ స్థలాల ఫోటోలు వివరాలతో సహా వారసత్వ పుస్తకాన్ని సిద్ధం చేస్తుండడం ఈ ఒక్క ఏడాదిలో మీరు సాధించిన విజయాలుగా భావిస్తున్నాం. భవిష్యత్తులో సంస్థను మరింత అభివృద్ధిలోకి నడిపించి కడప ఇంటాక్ చాప్టర్ ను దేశంలోనే నెంబర్ వన్ గా నిలపగలరని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎస్ ఎం డి భాషా, సొసైటీ ఉపాధ్యక్షులు పంతుల పవన్ కుమార్ పాల్గొన్నారు

# మదనపల్లెలో మరో ఇంట్లో దొంగతనం

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లెలోని నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లేఅవుట్లో సోమవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. కరెంటు మగ్గాల యజమాని సుధాకర్ తాళం వేసుకొని పొరుగు గ్రామానికి వెళ్లారు. గమనించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టారు. బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, కొంత నగదు చోరీ చేశారు. పని ముగించుకుని ఇంటికి వచ్చిన సుధాకర్ ఇంట్లో జరిగిన దొంగతనాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్టీఆర్ కారణ జన్ముడు

## పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ



రాజంపేట, మేజర్ న్యూస్‌బీ మాజీ ముఖ్య మంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కారణజన్ముడని టిడిపి పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలియజేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు రాజంపేట పార్లమెంట్ లీగల్ సెల్ ఆఫీసు నందు విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పుష్ప మాల వేసి ఆ మహనీయుని స్మరించుకుంటూ అందరికీ స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరి గోపుల లక్ష్మి నారాయణ.సీనియర్ న్యాయవాదులు ,సింగం శెట్టి కృష్ణ కుమార్..శ్రీ నాగా సుధాకర్ రెడ్డి.శ్రీ పలుకూరి రామాంజనేయులు.,వెంకట స్వామి, అబ్బూరి ప్రభాకర్ నాయుడు. సూర్య చైతన్య..,,అక్షయ్ కుమార్ తదితరులతో పాటు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ,సంజీవ రావు..శ్రీ సంబావు వెంకట రమణ, వినోద్ కుమార్, కృష్ణ చైతన్య, భాస్కర నాయుడు పాల్గొని ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు..ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తారక రాముడు కారణ జన్మడని, ఆయన పుట్టుక ఒక అద్భుతం అని అన్నారు. ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలకు భారత దేశంలో ఆద్యుడు రామారావు అని అన్నారు.

# ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలవేసి టెంకాయ కొట్టి నివాళులర్పించారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ఎస్ఆర్ శ్రీనివాసరెడ్డి సాంబశివారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపు కున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ తిప్పన పట్టాభి తిప్పన జయరాం బోలా శ్రీనివాసులు ఆరవ రఘురామయ్య నరసింహ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వేంపల్లె మేజర్ న్యూస్: టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనం గా నిర్వహించారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సీనియర్ నేత జగన్నాథ్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన ఎన్టీఆర్ అందరికీ ఆదర్శమని, సామాన్య మానవుడే నా దేవుడు, సమాజమే దేవాలయం, ఈ దేశానికి కాస్త నైవేద్యం సమర్పించడమే తన సిద్ధాంతమని చెప్పిన రాజకీయ సంస్కర్త ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, పాపిరెడ్డి, తెలంగాణ వలి, అల్లాబకష్, వెంకటస్వామి, మహమ్మద్, మల్లికార్జున, వేమా కుమార్, దక్కారమేష్, శ్రీను పాల్గొన్నారు.

# టైక్వాండోలో మోడల్ స్కూల్ సత్తా

## హర్షం వ్యక్తం చేసిన యాజమాన్యం



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ గోవాలో జరిగిన 7వ నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్‌లో పుల్లంపేట మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తాచాటి పలు పథకాలను సాధించారు. గోవా రాష్ట్రంలోని కాలింగట్ లో జరిగిన పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి, విద్యార్థినీలు ఈ. రోహిత్ 50-54 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, ఎస్ సంతోష్ రెడ్డి 50-54 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, జె .నికిత 55-59 కేజీలు విభాగంలో గోల్డ్ మెడల్, ఎస్. జోష్నా 55-59 విభాగంలో గోల్డ్ మెడల్, ఎస్. లహరి 50-54 విభాగంలో గోల్డ్ మెడల్, టీ. కార్తిక 30-34 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

# ముందస్తు అడ్మిషన్లు తగవు

## కార్పొరేట్ పాఠశాలలను తనిఖీ చేయాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: రాయలసీమ పరిధిలో ఉన్న ఉమ్మడి కడప, అనంతపురం, చిత్తూరు,కర్నూలు జిల్లాలో కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్స్ నిర్వహించారని వాటిని ఆకస్మిక తనిఖీ చేసి చర్యలు తీసు కోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం అంకన్న కోరారు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడి రాఘవరెడ్డిని ఆయన ఛాంబర్ లో కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎం అంకన్న మాట్లాడుతూ రాయలసీమ జోన్ పరిధిలో ఉన్న ఉమ్మడి జిల్లాలలో కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద,పెద్ద హోర్డింగులు ప్రచారాలతో హొరెత్తుతున్నాయని, ఇప్పటికే కార్పొరేట్ పాఠశా లలు 40 శాతం అడ్మిషన్లు పూర్తి చేశారని,అడ్మిషన్ టెస్ట్ నిర్వహించకూడదని నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ టెస్ట్‌లు కూడా నిర్వహిస్తున్నారని ఆరోపించారు వివిధ జిల్లాల్లో గుర్తింపు లేని పాఠశాలలను పత్రికల ద్వారా తెలియజేయాలన్నారు. పాఠశాల విద్యా శాఖ ఆర్జెడి రాఘవ రెడ్డి స్పందించి అక్రమ అడ్మిషన్లుకు అడ్డుకట్ట వేసేందుకు కార్పొరేట్, ఐపాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు డీఈఓలను ఆయన ఆదేశించాలని కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు ఇందులో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్యాదవ్, అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరుప్ తేజ, అనంతపురం పిడియస్‌యు జిల్లా నాయకులు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు పెద్దపల్లి గ్రామపంచాయతీ బెటాలియన్ సమీపాన మంగళవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు .అనంతరం వారు మాట్లా డుతూ పేదల ఆకలి తీర్చడంలో అన్న నందమూరి తారక రామారావు ముం దుం దేవారని, అప్పట్లో కిలో రెండు రూపాయల బియ్యాన్ని ప్రవేశపెట్టా రని, మహిళలను యువతను రాజకీయ నాయకులుగా ఎందరినో తయారు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని వారన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివరపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి దశరథ రామానాయుడు (దశ) మల్లు సంజీవరెడ్డి, నర్సిం హారెడ్డి, భాస్కర్ రెడ్డి, బాల్‌రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, వెలుగుపల్లె సుబ్బారెడ్డి, డాక్టర్ వీరభద్రుడు, మాధవరం రాజారామ్, సామా శ్రీనివాసులు, మామిడి సుబ్బా రెడ్డి, జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మూలపల్లె సుబ్బయ్య యాద ్వ్, బొడిచర్ల శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్,ఓబుల్ రెడ్డి, పిచ్చిరెడ్డి, రమణ యాదవ్, టక్కోలి శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సాదక్ భాష , కృష్ణ యాదవ్, కొమ్మ నాయన పల్లి ఓబుల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నల్లగొండ వెంకట్రామయ్య నాయుడు, పాల వెంకటసుబ్బయ్య యాదవ్, కమ్మ పాలెం మురళి నాయుడు, భాకరాపేట యూత్ ఎర్ర నాగు శ్రీనివాసులు నాయుడు, వంకర సుబ్బయ్య, కాడే రెడ్డయ్య నాయుడు, గిరియం నరసింహ నాయుడు, నరేంద్ర భూపతి నాయుడు, వెంకటేష్‌నాయుడు, సుబ్బయ్య నాయుడు, మాధవరం హరి పాల్గొన్నారు.

# కారులో నుంచి కింద పడి వ్యక్తి దుర్మరణం



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కారులో నుంచి కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం పాలైన విషాదకర సంఘటన మంగళవారం మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. తాలుక ఎస్సై రవికుమార్ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం లోని గంగవరం కు చెందిన తమిళ సెల్వం 60 మదనపల్లికి కారులో తన బంధువులతో కలిసి వస్తుండగా, పుంగనూరు రోడ్డు లోని 150 మైలు వద్ద కారు డోరు ఉన్నట్లుండి తెలుసు కొని కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని కుటుంబీకులు వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం తిరుపతికి తరలిస్తుండగా సిటిఎం వద్దకు వెళ్ళగానే మృతి చెందాడు. మృతుడికి భార్య అయిదుగురు పిల్లలు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు ఆంధ్రు ల ఆరాధ్య దైవమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం. ఫర్వీన్ తాజ్ కితాబు నిచ్చారు. మరణం లేని జననం,తెలుగు జాతి ఆత్మగౌరవ గొంతుక, నటసార్వ భౌముడు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకల ను పట్టణ పార్టీ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళ వారం బి.కొత్తకోట పట్టణం జ్యోతి చౌక్ నందు ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులర్పించి,కేక్ కట్ చేశారు.రాష్ట్ర తేదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం. పర్వీన్ తాజ్, నారాయణస్వామి రెడ్డి, కుడుము శ్రీనివాసులు, కనకంటి ప్రసాద్, దేరంగుల నారాయణ, చావిడి కిట్టన్న, సుకుమార్, రవికుమార్, ప్రభాకర్, ఎం.డి. మస్తాన్, గంజి.మోహన, సమీవుల్లా,మదార్ సాబ్,చాకనా, నాగరాజ కుక్కల, ప్రసాద్, శిల్పా అంజి, దేవుడు బండి నాగరాజు, సీనప్ప, బండి రమణ, శిద్దారెడ్డి, హుస్సేన్ ఖాన్, పద్మనాభ, డి.డీ.నరసింహులు, సురేష్, సూరి, అశోక నరసింహులు శివ, శ్రీనివాసులు రెడ్డప్ప,ఓబులేసు,భాస్కర్ రెడ్డి, మల్లెల రాజా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.28 విశ్వవిఖ్యాత నట సారభౌముడు, పద్మశ్రీ పురస్కార బిరుదాంకితుడు తెలుగు రాష్ట్ర ప్రజల హృదయ నేత, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి. తారక రామారావు 101వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన ఒంటిమిట్టలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల టిడిపి ఇన్చార్జ్ గజ్జల. నరసింహారెడ్డి, ఏ వన్ కాంట్రాక్టర్ ఎస్ వెంకటరమణ నేతృత్వంలో కార్యకర్తలు నిర్వహించారు. ముందుగా కార్యకర్తలు ఎన్టీ రామారావు చిత్రపటా నికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నాయ కులు కార్యకర్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్య మంత్రిగా ఉన్న రోజుల్లో ఇరు రాష్ట్రాల ప్రజలను సమానంగా చూసు కుంటూ సంక్షేమ పథకాలతో పరిపాలన చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఎంతో సుఖసంతోషాలతో వర్ధిల్లారన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, డాక్టర్ జిలాని భాష, షఫీ, డీలర్ రామ సుబ్బా రెడ్డి, వీరాంజనేయ రెడ్డి, నామాల.వెంకటయ్య, సాదు. శ్రీనివాసులు, కృష్ణమూర్తి , ఆలూరు. వెంకటసుబ్బయ్య, ప్రసాద్, నామాల. వెంకటసుబ్బయ్య ,ప్రతాపరెడ్డి, వినోద్ రెడ్డి, పత్తి. సుబ్బరాయుడు, ముద్దు. కృష్ణారెడ్డి, రాజారెడ్డి, లక్ష్మీ రెడ్డి,ఈశ్వరయ్య, భాష,అమానుల్లా, రాము, రామం జి బాబు, నాగరాజా, అయ్యవారయ్య, టి.వెంకటసుబ్బయ్య, చంద్రమౌళి, నరసింహులు ,శీను ,మల్లేష్, చెవుల .పిచ్చయ్య, రవి శంకర్ పాల్గొన్నారు.

# కోర్టులో గంగమ్మ తిరుణాల

అమ్మవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం, బండమీద కమ్మపల్లి భక్తు లు న్యాయ వాదుల సహకారంతో ఆలయ కమిటి పర్యవేక్షణలో మంగళవారం రాత్రి బుధవారం పగలు కోర్టు లో గంగమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహించడం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు పూర్తి చేసి అమ్మవారి అలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. అంగరంగ వైభవంగా జరిగే కోర్టులో గంగమ్మ జాతర సంద ర్భంగా వేలాదిగా తరలివచ్చే భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి ఎలాం టి ఇబ్బంది కలుగకుండా క్యూ లైన్లు,బారి కేడ్లు,చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. కోర్టులో గంగమ్మ జాతరకు మదనపల్లిలో ఎంతో ప్రత్యేకత వుంది. కోరు వారి కోరికలను కొంగు బంగారం చేసే చల్లనితల్లిగా ప్రతి యేటా గంగమ్మ జాతర ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. ఇందులో భాగం గా మంగళ వారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు అమరనాథ్ ఆచా ర్యులు, హరినాథ్ ఆచార్యులు వారిచే అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించడంతో పాటు ప్రత్యేకంగా అలంకరించడంతో భక్తి శ్రద్దల వేడుకలు మెదలు కాగా అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు.కన్నుల పండుగగా రాత్రి తిరుణాల కొనసాగింది. 29వ తేదీ బుధవారం పగలు తిరుణాల జరుగుతుంది. రాత్రి కీలు గుర్రాలు, మేళతాళాలు,పిల్లనగ్రోవి బృందాలతో అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగనుంది. కోర్టులో గంగమ్మ జాతరలో పుర ప్రజలు, భక్తాదులు,పెద్ద ఎత్తున పాల్గొని, అమ్మవారి కృపాకటాక్షానికి పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అపోహలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పోర్డు సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ జల్లా లలి తమ్మ అధ్యక్షతన ప్రపంచ రుతుచక్ర దినోత్సవ వేడుకలు మదనపల్లి పట్టణం స్థానిక ఎన్జిఓ హోంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిఏం అండ్ హెచ్ఓ డాక్టర్ దేవ శిరోమణి విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా దేవ శిరోమణి మాట్లాడుతూ ఆడ పిల్లలకు మొదటసారి రుతుస్రావం జరిగినప్పుడు సమాజంలో నేటికీ ఆచారాలు సాంప్ర దయాల పాటిస్తున్నారని, ఇది ప్రకృతి సిద్ధంగా ఆడవారి శరీరంలో కలిగే మార్పుల కారణంగా జరిగే సాధారణ ప్రక్రియ మాత్రమేనని తెలిపారు. సిబ్బంది పాఠశాలలకు వెళ్లి బాలికలకు నెలసరి సమయంలో వచ్చే మార్పుల పైన అగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని పన్నెండు సంవత్సరాల నుండి పరిశుభ్రతను పాటించి పౌష్టికాహారం తీసుకుంటే మంచి ఆరోగ్యవం తులుగా ఉండవచ్చునన్నారు. పన్నెండు నుండి యాభై ఐదు సంత్సరాల వరకు జరిగే ప్రకృతి పరమైన అంశమని తెలిపారు.డాక్టర్ అనుపమ ప్రసంగిస్తూ నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుపుతూ ప్యాడ్స్ ఉపయో గించడం, రోజు స్నానం చేయడం, మంచి ఆహారం తీసుకోవా లసిన అవ సరం గురించి వివరించారు.మదనపల్లి సిడిపిఓ సుజాత పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ ప్రత్యేక ఆహ్వానితులు రామమూర్తి, ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు,అంగన్వాడీ సూపర్వైజర్స్, పోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నాడు కార్యక్రమం జరిగింది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు, పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీని స్థాపించిన యుగపురుషుడుని స్మరిం చుకుంటూ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళు లు అర్పించి పార్టీజెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నం ద్యాల కొండారెడ్డి, రాష్ట్ర నాయకులు సియం సురేష్ నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తి యార్. కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైయస్ జబీబుల్లా బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ బొర్రా రామాంజ నేయులు మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురలీధర్ రెడ్డి మునీర్ అహ్మ మ్మద్ జంబాపురం రామాంజనేయులరెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి మండల మాజీ కన్వీనర్లు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి రాజుపాలెం మాజీ జెడ్పిటిసి భాస్కర్ మాజీ కౌన్సిలర్లు అమీర్ ఎర్రన్న సీతారామిరెడ్డి నాయకులు నల్లబోతుల నాగరాజు మహిళా నాయకు రాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ భోగా శివకల్యాణి పాల్గొన్నారు.

# వాసవిక్లబ్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదన పల్లి పట్టణంలోని వాసవి క్లబ్ వాసవి వనితా క్లబ్‌ల సం యుక్త ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల సోమవారం శ్రీభవానీ కెమికల్స్ వద్ద ప్రజల ఆరో గ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దాహం తీర్చడం కోసం చల్లని మజ్జిగను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనాథ్,వనిత క్లబ్ అధ్యక్షురాలు ఏ.జ్యోతి మాట్లాడుతూ వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని మే నెలలో ప్రతిరోజు పట్టణంలో ఎదో ఒక ప్రదేశంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 600 మందికి మజ్జిగ పంపిణి చేశామని ఇందుకు సహకరించిన దాతలు శ్రీనివాసులు,సత్య నారా యణలకు కృతజ్ఞతలు తెలిపారు.వాసవి క్లబ్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ప్రజా హితం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్య క్రమంలో క్లబ్స్ అధ్యక్షులు ఏ.శ్రీనాథ్, ఏ.జ్యోతి, వాసవి క్లబ్ కార్యదర్శి అమరనాథ్, కోశాధికారి ఆర్.లక్ష్మి దీపక్,జిల్లా పిఆర్ఓ కె.ప్రభాకర్ శెట్టి,క్లబ్స్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అధికారులు, సిబ్బందికి శిక్షణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 164 మదనపల్లి నియోజకవర్గం రిటర్నింగ్ అధికా రైన హరిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ.హరిప్రసాద్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరుగబోవు కౌంటింగ్ ప్రక్రియకు సంబందించి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.కౌంటింగ్ ప్రక్రియ నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు విధి,విధానాలు జాగ్రత్తగా పాటించాలన్నారు. అధికారులు, సిబ్బందికి సూచన లు, సలహాలు, జాగ్రత్తలను వివరించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహక రించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగిందని, అదే తరహాలో ఓట్ల లెక్కిం పు ప్రక్రియను నిర్వహిస్తామని ఆయన ధీమా చేశారు. కార్యక్రమంలో ఎన్నికల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి : డిఎంహెచ్ఓ



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవా లని మెన్సస్ సమయంలో పిల్లల కు ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు అన్నారు ఋతుస్రావ, పరి శుభ్రత దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక డిఎం హెచ్ ఓ కార్యక్రమం నుంచి ఐటిఐ సర్కిల్ వరకు బాలికలకు అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా అధికారి నాగరాజు మాట్లాడుతూ కౌమార దశలో బాలికలకు పీరియడ్స్ రావ డం సర్వసాధారణ మన్నారు ఇందులో ఎలాంటి మూఢ నమ్మకాలకు తావు లేదన్నారు ఆ సమయంలో బాలికలకు ఇబ్బందికి గురవుతారని చెప్పారు మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు ఉపశమనం కోసం ఐరన్ టాబ్లెట్లు వాడాల్సిన అవసరం ఉందని చెప్పారు రెగ్యులర్గా నెలకోసారి పీరియడ్స్ వస్తాయని తల్లిదండ్రులు దానికి సంబంధించిన బడ్జెట్‌ను కేటాయించు కోవా లన్నారు మెన్సస్ సమయంలో బాలికలు ఇంట్లోకి రాకూడ దు,బయట తిరిగ కూడదని పెద్దలు ఆంక్షలు పెడుతుంటారని అయితే అలాంటివి ఏమి అవ సరం లేదని చెప్పారు యధావిధిగా వారి పనులు చేసుకోవచ్చుని చెప్పారు ఈ విషయంలో బాలికలకు అవగాహన కల్పించడం ప్రభుత్వ విధానమని చెప్పా రు ఆ పీరియడ్స్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకో వడం మంచిదని చెప్పారు ఈ ర్యాలీలో జడ్పిసిఈఓ, ఐసిడిఎస్ పిడి,మెప్మా , స్టేప్‌సిఈఓ ,పిఓ రమేష్,ఏఎన్ఎమ్లు, ఆశా వర్కర్లు, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# జి.వి.ఆర్ బలిజ వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన



మదనపల్లె, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లె బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సిటిఎం రైల్వే స్టేషన్, తిరుపతి రోడ్డులో గల శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికకు విశేష స్పందన లభించి నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా సీటీఎం సర్పంచ్ ఆనంద్ పార్థసారథి,పొగాకుల వీర ప్రతాప్, జివిఆర్ బలిజ ఫ్రీ మ్యాట్రిమోనీ వ్యవస్థా పకులు జి.వి.రమణ,బందం చంద్ర, పి.శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహం కాని బలిజ యువతీ,యువకులు పెళ్లి సంబంధాలు చూసుకోవాలనే సదు ద్దేశంతో ఈ వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశామన్నారు.ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, కడప, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాల నుండి సుమారు 60 బలిజ కుటుంబాల వారు వివాహ సంబంధాల కోసం హాజ రయ్యారు. ప్రస్తుతం బలిజలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కలిసికట్టు గా ముందుకు సాగి బలిజల ఐక్యతను చాటుకోవాలన్నారు.ఈ వివాహ పరిచయ వేదిక ద్వారా కొన్ని వివాహ సంబంధాలు కుదురుతాయని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని బలిజ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలను ఏర్పాటు చేయ నున్నట్లు వారు స్పష్టం చేశారు.

# నైరుతి రుతుపవనాలపైనే ఆశలు..!

మొదటిపేజీ తరువాయి




పంటలు కూడా ఎక్కువగా సాగవఅవుతూ వస్తోంది. ఈ ప్రాంతంలో నల్ల రేగడి పొలాల లో ఎక్కువగా ఉన్నందువల్ల శనగ పంట సాగు చేయడంలో రబీలో కడప జిల్లా లోనే మొదటి స్థానం పెద్ద ముడియం మండలం రెండవ స్థానంలో రాజుపాళెం మండలం నిలుస్తుంది. ఈ పంటను సాగుకు పదునైన వర్షానికి శనగ విత్తనం విత్తిన తర్వాత అడపా దడపాగఒకసారి ఒక వర్షం కురిస్తే మంచి దిగుబడులు రైతులు సాధిస్తున్నారు. అయితే గత ఏడాది వర్షాలు లేక సాగు నీరు అందని ప్రాంతం అంతా వేల ఎకరాల్లో శనగ పంటను సాగు చేయలేక బీడు భూములుగా ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముందుగా బీడు పొలాల్లో ఎకరాకు రెండు నుంచి మూడు బస్తాలు రసాయనిక ఎరువులు విత్తుకున్నారు. పంట సాగు చేసేందుకు వర్షం రాకపోవడంతో సేద్యం, రసాయనిక ఎరువుల ఖర్చులు వృధా అయ్యాయి వేసవిలో ఎక్కువగా నీటి తడులను అందించి కొర్ర ,నువ్వుల పంటను సాగు చేశారు ఎక్కువగా మైలవరం రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందింది గత ఏడాది శ్రీశైలం రిజర్వాయర్లో అనుకున్న మేర నీటి నిల్వల లభ్యత లేకపోవడం జరిగింది. రిజర్వాయర్.కు అనుసంధానంగా ఉన్న చాపాడుకేసి కాలువ పరిధిలో సక్రమంగా సాగ నీరు అందక వరి పంటకు బదులుగా కొద్ది మేర పత్తి, ఆరుతడి పంటలను సాగు చేసుకోవాల్సి వచ్చింది. గత ఏడాది వ్యవసాయ అధికారుల గణాంకాల మేరకు పత్తి1,490 మినుము 6559 జొన్న2572 శనగ10,787 వేల ఎకరాల్లో పంట సాగు చేశారు. కరు వుతో ఇబ్బందులు పడిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ పంటల బీమా వర్తింపు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా గంగమ్మ తిరుణాల

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని పగడాల పల్లి గ్రామంలో మంగళవారం గంగమ్మ తిరుణాల ఘనంగా జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కు లు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కోలాటాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎ టువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

### డిఎస్పీ ప్రసాద్ రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం మదనపల్లె డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్, సీఐ మధు,ఎస్ఐ తిప్పే స్వామి మంగళవారం మండలంలోని పాత నేరస్తులు, రౌడీలు, నేర చరిత్ర కలిగిన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. నేరచరిత్ర కలిగిన వారంనేరతా సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ఉన్న నేపథ్యంలో ఎవరు గానీ అల్లర్లు, గొడవలు చేయవద్దని హెచ్చ రించారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పోలీసుల దృష్టికి ఫిర్యాదులు వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రౌడీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. నేర చరిత్ర కలిగిన వారు ఎలా నడుచుకోవాలో కౌన్సెలింగ్ నిర్వహించి ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నజీర్, భాస్కర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్ట పగలే చుక్కలు..

మొదటిపేజీ తరువాయి

అసలు ప్రైవేటు పాఠశాలలను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాతే వారికి అనుమతులు ఇవ్వాల్సి ఉన్న వీరి వెనక రాజకీయ నాయకులు, పెద్ద పెద్ద బడా వారు ఉండడంతో ఇది ఒక మాఫియా వ్యాపారంలా తయారైంది. అలాగే ప్రైవేటు పాఠశాలలో చదివే వారికి కూడా ప్రభుత్వం అమ్మబడి ఇస్తుండడంతో వసతులు లేకపోయినా ప్రైవేట్ మాయా జాలంలో పడి తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని సమర్పించుకుంటున్నారు.

### ఎల్కేజీకి వేల రూపాయలు

ఎల్కేజీ పిల్లాడికి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, భవిష్యత్తులో మీ పిల్లలని ఉన్నత స్థాయిలో పెడతామని, ఎవరో ఒకరు కష్టపడి ఆ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిని చూపించి పాఠశాలల్లో చేర్చుకోవడం, అటు తర్వాత ఫీజుల కోసం వేధించడం ప్రైవేటు పాఠశాల విధానం. అలాగే చిన్నపిల్లలకు కూడా అడ్డమైన కోర్సుల పేరుతో వారు మోయలేని భారాన్ని పుస్తకాల రూపంలో అంటగట్టి చిన్నతనంలోనే వారికి బరువు బాధ్యతలను నేర్పిస్తున్న ఘనత ప్రైవేట్ స్కూళ్లకే చెందుతుంది. మనం ప్రతిరోజు స్కూల్‌కి వెళ్లే విద్యార్థులను చూస్తే వారి కష్టమేంటో అర్థం అవుతుంది. మరి విచ్చలవిడిగా ఎల్కేజీ నుండి ఇంటర్ వరకు వేల నుండి లక్ష రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేటు మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు స్వామి కార్యం స్వకార్యం నిర్వహించుకునే పనిలో జోరుగా ఉన్నారు.

### క్రీడామైదానాలు ఎక్కడ?

చాలావరకు ప్రైవేటు పాఠశాలలో క్రీడా మైదానాలు మచ్చుకైనా కనిపించవు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలకు క్రీడా మైదానం ఉంటేనే అనుమతులు ఇవ్వాల్సి ఉన్న అన్ని పాఠశాలల్లోనూ అసలు క్రీడలు అంటే ఏంటో తెలియని పరిస్థితి ఏర్పడింది. కేవలం పాఠశాల వార్షికోత్సవంలో గానా బజానాతో, పిల్లలను విహారయాత్రలకు తీసుకువెళ్లడం తప్ప ప్రైవేట్ పాఠశాలల్లో క్రీడలు కనిపించవు. మరి క్రీడా మైదానాలు లేక క్రీడలు లేక కేవలం చదువుల ఒత్తిడితో అనేకమంది చిన్న వయసులోనే అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో చాలామంది విద్యార్థులు కళ్లద్దాలతో కనిపిస్తున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేటు పాఠశాలల ఫీజులు దోపిడీతో తల్లిదండ్రుల ఆర్థికంగా, చదువుల పేరుతో విద్యార్థులు మానసికంగా తమ ఉనికిని కోల్పోతున్నారు. మరి ప్రభుత్వాలు జీవోలు జారీ చేసి చేతులు దులుపుకోవడం తప్ప అధికారుల చేత ఆ జీవోలు అమలు చేసే బాధ్యత తీసుకోకపోవడం, అమలు చేయాల్సిన అధికారులు మాఫియాకి భయపడుతున్నాడంతో ప్రైవేట్ పాఠశాలల దోపిడి రాజ్యం మూడు పువ్వులు ఆరు కాయల్లా కొనసాగుతుంది.

### ఇంటింటికి ఉపాధ్యాయులు

ఇంటింటికి ఉపాధ్యాయులు అంటే ఇదేదో విద్యార్థులను ఉద్ధరించే ప్రోగ్రాం అనుకునేరు. కానే కాదు ప్రభుత్వం వాలంటీర్లను పెట్టి ప్రభుత్వ పథకాలను ఇంటింటికి అందిస్తున్న తీరులాగా, ప్రైవేటు పాఠశాలలు కూడా ఇళ్లల్లో ఉన్న విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించేందుకు తమ ఉపాధ్యాయులను ఇంటింటికి పంపిస్తూ తమ పాఠశాలలో విద్య గురించి కమ్మని కథలు చెబుతూ తల్లిదండ్రులను మాయ చేసి అడ్మిషన్లు పొందేందుకు వేస్తున్న ఎత్తు కదా. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల మధ్య పోటీ తత్వం పెరిగిపోవడంతో ఆఫర్లు కూడా బాగానే ఇస్తున్నారు. అయితే ఇచ్చిన ఆఫర్లను అందిపుచ్చుకునేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపారు అంటే ఆ ఆఫర్ డబ్బులు కూడా పిల్లలు పాఠశాలల్లో చేరిన తర్వాత వసూలు చేసుకునే తంత్రం ప్రైవేటు పాఠశాలల వద్ద ఉంది. అదే యూనిఫామ్, పుస్తకాలు, వివిధ కోర్సులు, ప్రైవేటు ఇలా రకరకాల పేర్లు చెప్పి చెప్పిన ఫీజులకి వసూలు చేసే ఫీజులకి ఎటువంటి సంబంధం లేకుండా దోపిడీ చేస్తున్నారు. పోనీ విద్య అయినా నాణ్యతగా ఉంటుందా అంటే అక్కడ అంత సీన్ ఉండదు. అది విద్యార్థుల పై ఆధారపడి ఉంటుంది కానీ, ఆ పాఠశాలలు చేసే గొప్పతనం ఏమీ ఉండదు. కాబట్టి ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు కూడా మారాయి కాబట్టి తల్లిదండ్రులు నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయుల వద్ద పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తే బాగుంటుందని, కేవలం పైపై మెరుగులతో, మాయ మాటలతో కథలు చెప్పి పట్ట పగలే చుక్కలు చూపించే ప్రైవేటు మాఫియా మోజులో పడవద్దని పలువురు హితవు పలుకుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలో మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతిని స్థానిక టిడిపి కార్యాలయంలో అట్లూరు మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేననన్నారు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారనీ అన్నారు అనంతరం అట్లూరు మండల టిడిపి నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని , ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు ఎన్టీఆర్ కేవలం సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకోచ్చారన్నారు ఆయన నటుడిగా, రాజకీయ నాయకుడిగా, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి అన్ని రంగాలలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య , అబ్జర్వర్ శివయ్య స్వామి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, అల్లం వెంకట సుబ్బయ్య, జయక్రిష్ణారెడ్డి, రాధాకృష్ణారెడ్డి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేరు మినరల్.. నీరంతా కెమికల్

మొదటిపేజీ తరువాయి

భ్రమ పడి కొంటున్న జనం,,, అమాయకత్వమే ఆసరాగా ఈ వ్యాపారం మూడు.... పువ్వులు ఆరుకాయలుగా సాగిపోతుంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టాలను అతిక్రమించి వందల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. నీటి వ్యాపారం టర్నోవర్ సాలిన కోట్లకు పడగలెత్తుతున్నాయి ప్రతిరోజు అక్రమంగా నడిచే మినరల్ వాటర్ ప్లాంట్ల టర్నోవర్ కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. వేసవికాలంలో ఈ టర్నోవర్ రెట్టింపు అవుతుంది. అనధికార ప్లాంట్ అధికం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్( బి ఐ ఎస్ ) అనుమతి ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ లో 100 పైగా ఉంటే అనధికారికంగా చట్ట విరుద్ధంగా అనేక ప్లాంట్లు నడుస్తున్నాయి. వీటి జోలికి వెళ్లేందుకు ఏ అధికారి సాహసం చేయడు.పేరుకు మినరల్... కానీ ఈ బాటిల్స్ లో ప్రమాదకరమైన రసాయనాలు, ఉంటాయి. బ్రాండెడ్ కంపెనీ 20 లీటర్ల క్యాన్ ధర రూ.75 రూపాయలు ఊరు పేరు లేని వాటర్ క్యాన్ ధర 20 నుంచి 25 రూపాయలు మాత్రమే. ధర తక్కువ కావడంతో ఎంతోమంది వీటినే కొనుగోలు చేస్తున్నారు. కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్లు బిఎస్ఐ అనుమతి ఉన్నట్లు ఐఎస్ఐ ముద్రతో విక్రయించడం మామూలు అయిపోయింది. బ్రాండెడ్ మినరల్ వాటర్ ప్లాంట్లకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ అనుమతి ఉంటుంది. ఈ ప్లాంటర్లో కెమిస్టు ఉంటారు. బిఐఎస్ ప్రతినెల ఈ ప్లాంట్లను తనిఖీ చేస్తూ ఉంటుంది. గుర్తింపు పొందిన ల్యాబ్ లలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్ష చేసి బిఎస్ఐ ధ్రువీకరణ పత్రం ఇస్తుంది. కానీ ఇలాంటి అధికార ప్లాంట్లు అతి తక్కువగా ఉన్నాయి. కానీ చాలామంది అనధికారికంగా ప్రభుత్వ భూముల్లో వ్యవసాయ క్షేత్రాలలో ప్రైవేటు స్థలాలను లీజుకు తీసుకొని తక్కువ పెట్టుబడితో అనుమతులు లేకుండా బోర్లని తవ్వి,,, వాటిని నాణ్యతలేని ఫిల్టర్లతో వడపోసి విక్రయిస్తున్నారు. వీటిపై రెవెన్యూ శాఖ పర్యవేక్షణ అసలు లేదు. మీరు ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించరు. ప్రభుత్వం రూపొందించిన వాల్టా (వాటర్ ల్యాండ్ అండ్ ట్రీ )చట్టం కూడా పనిచేయదు.భూగర్భ జలాలను ఏదేచ్ఛంగా, సరిగా శుద్ధి చేయని నీటిని మంచినీరు పేరుతో బాటిల్స్ ను తీసుకు వెళ్లే వేలాది వాహనాలు మండల వ్యాప్తంగా దర్శనం ఇస్తున్నాయి. జమ్మలమడుగు నగర పాలక సంస్థతో పాటు జిల్లా గ్రామీణ ప్రాంతాలలో అనధికారికంగా నడిచే మినరల్ వాటర్ ప్లాంట్లపై ఏ శాఖకు నియంత్రణ లేదు. ఐఎస్ఐ వాటర్



బాటిల్ ప్లాంట్ లో నెలకొల్పాలంటే 40 లక్షల రూపాయల వరకు పెట్టుబడి కావాలి. అదే భూగర్భ జలాలను తోడి తూతు మంత్రంగా శుద్ధి చేసి బాటిల్స్ లో నింపి అమ్మే ప్లాంట్లకు రూ.5 లక్షల లోపే పెట్టుబడి.రెండు వాహనాలు ఉంటే చాలుఫుడ్ ఇన్స్పెక్టర్లకు మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి తీరిక ఉండదు. ఈ ప్లాంట్లల్లోకి వెళితే అక్కడ తయారయ్యే నీటిని మనం తాగుతున్నామా అనే విధంగా భయానక పరిస్థితులు దర్శనమిస్తాయి. మంచినీటిలో బ్యాక్టీరియా ఉంటే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం ౨-2006 కింద ఫుడ్ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవచ్చు. నీరు క్యాల్షియం మెగ్నీషియం, నైట్రేట్,ఫ్లోరైడ్,క్లోరైడ్,లాంటి పూర్తిగా కరిగిపోయే పదార్థ స్వభావం కలిగి ఉండాలి. ఇవి లీటరుకు 500 ఎంజి నుండి 2000 ఎంజీ వరకు ఉండాలి. కానీ 50 ఎంజి కంటే తక్కువగా ఉంటే ఆ నీటిని తాగరాదు. పెద్ద హోటల్లో ఫంక్షన్ హాళ్లు,ఇళ్లకు, దేవాలయాలకు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు ఇంకా ప్రైవేట్ ప్రభుత్వ సంస్థలకు ప్రతిరోజు మంచినీటి క్యాన్లు సరఫరా చేసే వాటిలో అధిక భాగం అనుమతులు లేని వాటర్ ప్లాంట్లే కావడం విశేషం.

# పీలేరులో టిడిపి అభ్యర్థి గెలుపు ఖాయం



పీలేరు మేజర్ న్యూస్ ఈనెల 13వ తేదీన జరిగిన ఎన్నికలలో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నల్లారి కుటుంబానికి జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉన్నది ఇతని తండ్రి నల్లారి అమర్నాథ్ రెడ్డి సహకార శాఖ మంత్రిగా ఉన్నారు. అన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేయించారు. ప్రతి గ్రామంలోని ప్రతివీధులు సిమెంట్ రోడ్లు మురికినీటి కాలువలు విద్యుత్ దీపాలు వేయించారు. కె.వి పల్లి మండలంలోని జిల్లెల్ల పంచా యతీ వద్ద పించా నదిపై మూడు కోట్ల రూపాయలతో ఓవర్ బ్రిడ్జ్ వేయించారు. పీలేరులో రైల్వేస్ అండర్ బిట్స్ పీలేరు సదుం మార్గమధ్యంలో పింఛా నదిపై మూడు కోట్ల రూపాయలతో ఓవర్ బ్రిడ్జి వేయించారు. రాకపోకలకు రోడ్ల విస్తరణ ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయించారు. 2014లో 2019లోను శాసనసభకు పోటీ చేసి ఓటమి పొందారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆ పార్టీలో చేరారు ఇతని ప్రతివను గుర్తించిన చంద్రబాబు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని ఇచ్చారు. ఐదు సంవత్సరాలుగా కిషోర్ కుమార్ రెడ్డి ఓడిపోయానని దిగులు పడకుండా ప్రతి గ్రామం ప్రతి మండలంలో తిరిగి వైసిపి నాయకులు చేసిన అరాచకాలకు ధైర్యంగా ఎదుర్కొన్నారు. కిషోర్ కుమార్ రెడ్డి తో పటు అతని అనుచరులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిన భయపడలేదు అదే సమయంలో ఇతని భార్య నల్లారి తనుజా రెడ్డి కార్యకర్తల కుటుంబాల ఇండ్లకువెళ్లి ధైర్యం చెప్పారు. వైసీపీకి చెందిన కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున టిడిపిలో చేరారు. సుమారుగా ఈ నియోజకవర్గంలో 30 వేల మంది ఇతని సమక్షంలో చేరారు. 2019లో జరిగిన ఎన్నికల లో కేవలం ఎనిమిది వేల ఓట్లతో ఓటమి పొందారు. పీలేరు మండలంలోని పీలేరు దొడ్డిపల్లి, గూడరేవు పల్లి, ఎర్రగుంటపల్లి, ముడుపులు వేముల, జాండ్ల గ్రామాలలో ఉన్న సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడారు. ప్రస్తుతం వీటి విలువ సుమారు 1000 కోట్లు రూపాయలు ఉంది. రెండు నెలలకు మునుపు పీలేరు మదనపల్లి రోడ్లు వేపుల బైలు గ్రామ సమీపంలో జరిగిన బహిరంగ సమావేశంలో సుమారు రెండు లక్షల మంది హాజరయ్యారు ముఖ్యఅతిథిగా వచ్చిన చంద్రబాబు జన వాహిని చూసి ఆశ్చర్యపోయారు. ఈ నియోజకవర్గంలో నుంచి మైనారిటీలందరూ కిషోర్ కుమార్ రెడ్డికు మద్దతు పలికారు. ఉద్యోగస్తులలో 90 శాతం కిషోర్ కుమార్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేశారు. వచ్చే నెల నాలుగో తేదీన రానున్న ఫలితాలలో కిషోర్ కుమార్ రెడ్డికు సుమారు 30 వేల మెజారిటీ తో గెలిచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వీరబల్లిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వీరబల్లి మేజర్ న్యూస్ విశ్వ విఖ్యాత నటసార్వభౌములు నందమూరి తారక రామారావు గారి 101 వ జయంతి వేడుక లను మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు ఏం భానుగోపాల్ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయ రంగ ప్రవేశం అప్పట్లో ఓ సంచలనంగా మారిందని చెప్పారు. టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని ఎన్టీఆర్ మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డి, సర్పంచ్ నాగార్జునఆచారి, రామ్మోహన్‌రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, నాగూర్ రెడ్డి, నాగసుబ్బయ్య నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ, చానుభాష, రాజరాజు, భాస్కర్‌రాజు, రమణా నాయుడు, సుధాకర్, చలపతి, సీతారామరాజు, వాసు దేవరాజు, భాస్కర్, హరి, తిమ్మయ్య, పవన్ కళ్యాణ్, వినయ్‌రమణ, నాగప్ప నాయుడు, రామకృష్ణ రాజు, వి రామృత నాయుడు, కొత్తపల్లి ఆంజనేయులు, మహేష్, జై చంద్రరాజు, సురేంద్ర, సుధాకర్ రాజు, ధర్మయ్య, కేశవులు, కనితి, వెంకటరమణ, నాగేశ్వర, వెంకట రమణ, సుబ్బరామ, రాజా, శివ, రమణ, నర్సింలు పాల్గొన్నారు.

### హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌ని ఆశ్రయించిన డిగ్రీ విద్యార్థులు

## డిప్యూటీ తహసిల్దారుకు ఫిర్యాదు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులను ఫీజు చెల్లించ లేదని కాలేజీ యాజమాన్యం ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్‌కి అనుమతించడం లేదు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం తరఫున వచ్చేటువంటి జగ నన్న విద్యా దీవెన వారి ఖాతాలోకి జమ అవ్వలేదు. కాలేజీ యాజమాన్యం మాత్రం దానితో పని లేకుండా ఫీజు చెల్లించి, పరీక్షలకు మరియు ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్‌కు హాజరు కావాలని తెలియజేశారు. ఫీజు కట్టని యెడల పరీక్షలకు ప్రాక్టికల్స్‌కు అనుమతించం అని ఫీజు కట్టని విద్యార్థులను తరగతి గదుల నుండి బయటకు పంపిస్తూ ఉన్నారు. విద్యార్థులు అవమానానికి గురి కావాల్సి వస్తుందని వాపోతున్నారు. దీనిపైన సదరు విద్యార్థులు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కరుణాకర్‌ని సంప్రదించడం జరిగింది. వెంటనే వారు స్పందించి ప్రొద్దుటూరు మండల డిప్యూటీ తాహసిల్దారు, ఆర్‌జెడికి ఫిర్యాదు చేసి, వినతి పత్రం అందించి విద్యార్థులకు తగు న్యాయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు సంస్థ సభ్యులు కార్తీక్, వెంకట్, గణేష్ కుమార్, మహమ్మద్, రాజు పాల్గొన్నారు.

## పనులు చేయండి.. ఉపాధి పొందండి



పీలేరు మేజర్ న్యూస్ పనులు చేయండి ఉపాధి పొందండి అని కలికిరి ఏపిడి నందకుమార్ రెడ్డి పీలేరు ఎపిఓ మహేష్ అన్నారు. మంగళ వారం ఉదయం తలుపుల మేళ్ల చెరువు పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు, ఫారంపండ్లు, మామిడి మొక్కలు పెంపకం, ట్రెంచ్‌లు, ఏటవాలు ప్రాంతాల్లో కందకాల తవ్వకాలు, పశుగ్రాస పెంపకం లాంటి పనులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అవకాశం ఉన్న రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకుని నగరాలకు వలస వెళ్లే పరిస్థితి రానీయకుండా ప్రభుత్వం విరివిగా ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి పని కల్పిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు నేరుగా వారి వారి ఖాతాల లోనే కూలీ నగదు ప్రభుత్వం నుండి బదిలీ చేయడం జరుగుతుందని తెలి పారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా కూలీల కష్టం కూలీలకే అందజేయ డం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బందికి సైతం కూలీలకు నిబంధనల మేరకు తగిన వసతులు కల్పిం చాలని పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా, తాము గుర్తిం చినా తగిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని టీడీపి కార్యాలయంలో మంగళవారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ తెలుగు జాతి విలువలు పెంచిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఆయన ఆశలతో నేడు తెలుగుదేశం నడుస్తుందని ఇప్పుడు జరిగిన ఎన్నికలలో స్వర్గీయ ఎన్టీఆర్ ఆశీర్వాదాలతో కూటమి అభ్యర్థులు అందరు అఖండ మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని బీటెక్ రవి పేర్కొన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు స్వర్గీయ నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పులివెందుల టీడీపి పట్టణాధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాదరెడ్డి, మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్‌లో పోరాడి ఓడిన పోలీస్ జట్టు



నందలూరు, మేజర్ న్యూస్‌బీ నందలూరు ప్రీమియర్ లీగ్ 8వ సీజన్లో భాగంగా నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లెలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఓపెన్ టు ఆల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో మంగళవారం ఉదయం జరిగిన మ్యాచ్ నందు పోలీసు జట్టు పై గాంధీనగర్ జట్టు విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన గాంధీనగర్ జట్టు 14 ఓవర్లలో 140 పరుగులకు చేసింది. పోలీసు జట్టులో రాజంపేట డిఎస్పి వి ఎన్ కే చైతన్య నాలుగు ఓవర్లు వేసి నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం విజయం కోసం బరిలో పోలీసు జట్టు 14 ఓవర్లలో 115 పరులకు 9 వికెట్లను కోల్పోయి పరాజయం చెందింది. ఎస్సై మహమ్మద్ అబ్దుల్ జహీర్ 41 పరుగులతో ఒంటరి పోరాటం చేసిన జట్టుకు విజయం అందించలేకపోయాడు. గాంధీనగర్ జట్టు ఆటగాడు 84 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు బాలాజీ శివశంకర్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బుల చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందుకున్నారు.

## ఎన్టీఆర్ 101వ జన్మదిన వేడుకలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలో నందమూరి తారక రామారావు జన్మదినోత్సవ కార్యక్రమాలను రైల్వేకోడూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ ముక్క రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య నిర్వహించారు. రాఘవ రాజపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కారూపానందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీని స్థాపించి అనధి కాలంలోనే రాష్ట్రంలో సుపరిపాలన చేసిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామా రావు అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికి రాష్ట్రాలలో కొనసాగు తున్నాయని అన్నారు. బడుగు బల హీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఎన్‌టి రామారావు సేవలు మరువరానివని రూపా నందరెడ్డి అన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో తల్లెం రమణారెడ్డి కట్టా గుండయ్య నాయుడు, శ్రీనివాస్ నాయుడు సహ దేవరెడ్డి తిప్పన రాజశేఖర్ తాతంశెట్టి నాగేంద్ర, మలిశెట్టి మురళీధర్ గౌడ్, నార్జాల హేమరాజ్, పోతు రాజు నవీన్, వెంకటేశ్వరరాజు, పందేటి వెంకట రామరాజు, చిట్వేలి, ఓబుల వారిపల్లి, పెనగలూరు, కోడూరు ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి వల్లభుడు ఎన్టీఆర్!



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించి, అడుగు బడుగు అట్టడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షకుల సంక్షే మం కోసం తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగు నేలకు రామరాజ్య మిచ్చి యావత్ దేశమే తెలుగుదేశం వైపు చూసేలా సంక్షేమపాలన అందించిన తారకరాముడు, కారణ జన్ముడు, యుగ పురుషుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురష్క రించుకుని స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో ఆయన సేవలను కొనియాడి, ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించిన ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ బిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, నందమూరి యువ సేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, ప్రధానకార్యదర్శి డా.మచ్చా నాగభూషణం(అఖండ) పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటిద్దాం-వ్యాధులను నివారిద్దాం

### తొట్టిగారి పల్లె వైద్యాధికారి డాక్టర్ జె.వినయ్ కుమార్



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి అంగన్వాడి సెంటర్ నందు మంగళవారం శిశు సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో ప్రపంచ నెలసరి దినోత్సవం బాలికలకు అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొట్టిగారిపల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జే. వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రుతుస్రావం అనేది సాధారణ ప్రక్రియ ఇది ఒక వ్యాధి కాదు ఈ విషయంలో సిగ్గుపడాల్సిన అవసరం లేదని నెలసరి బహిష్ట సమయంలో రెండు నుంచి మూడు రోజుల వరకు శుభ్రమైనటువంటి శానిటరి నాపికన్స్ వాడవచ్చునని పేర్కొన్నారు. శానిటరీ నాప్కిన్స్ వాడటం వలన అంటువ్యాధులను, అసంక్రమణ వ్యాధులైనటువంటి క్యాన్సరు మొదలగు వాటిని నివారించవచ్చని, ఆరోగ్య శుభ్రతను పాటించి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి బహిష్ట సమయంలో ఏదైనా సమస్యలు ఉంటే వైద్యాధికారి సలహాలు సూచనలు తీసుకోవలసినదిగా కోరారు. అనంతరం శిశు సంక్షేమ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ బహిష్ట సమయంలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే వైద్యం చేపించుకొని మంచి పౌష్టికాహారం తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది పేర్కొనడమైనది ఈ కార్యక్రమంలో బి. వెంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ అపోహలు, మరియు సోషల్ స్టిక్ మ అనేది లేకుండా వ్యక్తిగత పరిశుభ్రతను, చేతులు శుభ్రతను పాటించి, బహిష్ట సమయంలో మంచి పౌష్టికాహారం, ఐరన్ మాత్రలు మింగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య, శిశుసంక్షేమ సూపర్వైజర్స్ అరుణ, సుబ్బలక్ష్మి మహిళా సమైక్య కార్యకర్త మల్లేశ్వరి, ఏ.ఎన్.యంలు, ఆశలు, అంగన్వాడికార్యకర్తలు. ఆయాలు పాల్గొన్నారు.

## ఆర్‌బికే ఇన్‌చార్జ్‌లకు ఖరీఫ్ శిక్షణపై తరగతులు



బద్వేలు మేజర్‌న్యూస్: బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేలు మండలానికి చెందిన 10 రైతు భరోసా కేంద్రం సహాయ కులకు ఖరీఫ్,24 సీజన్ సమాయత్తంపై మండల వ్యవసాయ అధికారి కె.చంద్రమోహన్ రెడ్డితో కలిసి మంగళవారం స్థానిక బద్వేలు అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు శిక్షణ మరియు సమీక్ష నిర్వహించారు. జీలుగ, జనుము, పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట ఎరువుల విత్తన పంపిణీ, రసాయనిక ఎరువులు సరఫరా ప్రణాళిక వంటి అంశాలపై సమగ్రంగా చర్చించడం జరిగింది. రైతుల మొబైల్ నెంబర్ అప్డేషన్ నిర్దేశిత యాప్‌లో ఈరోజు సాయంత్రం లోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటల పై చీడ పీడలను గుర్తించి రైతులకు సస్య రక్షణ చర్యలు సూచించాలి రైతులకు అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా వేయాలి. రైతు భరోసా కేంద్రం రిజిస్టర్స్ ను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. సిఎం ఆప్ ద్వారా మార్కెట్ ధరలు అప్లోడ్ చేయాలి ప్రతి పంట సాగులో విత్తన శుద్ధి,ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి పని చేసే రైతుల సంఖ్య, విస్తీర్ణము పెంచాలని, క్షేత్ర స్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. ఈకార్య్రమంలో బద్వేలు మండల వ్యవసాయ అధికారి కె.చంద్రమోహన్ రెడ్డి,10మంది రైతు భరోసా కేంద్రం సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెచప్పుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు

### టిడిపి మైనార్టీ నాయకులు అన్వర్ బాషా కితాబు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నిరుపేదల గుండెచప్పుడు,ఆంధ్రుల అభిమాన నాయకుడు అని టిడిపి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా కితాబు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆదేశాల మేరకు అన్వర్ బాషా ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా అన్వర్ బాషా మాట్లాడుతూ సుమారు 300లకు పైగా చిత్రాల్లో నటించి ప్రజల్లో తిరుగులేని అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. రాముడు, కృష్ణుడు పాత్రలు ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు.ప్రజలు తనపై చూపుతున్న అభిమానాన్ని చూసి 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 మాసాల్లోనే అత్యధిక స్థానాల్లో పార్టీని గెలిపించి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతున్న రోజుల్లో ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం పార్టీ సత్తాను ఢిల్లీకి తెలియజేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్,రాజన్న,రామన్న,కేకే వెంకట్ కుమార్,తాజ్ బాషా,జనార్ధన్,తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి గత పరిశుభ్రత తోనే ఆరోగ్యం

### సీడీపీఓ శ్రీలత



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం జెండామాను వీధి లోని కిశోర బాలికలకు, మహిళలకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై మంగళవారం ఐసీడీఎస్ సీడీపీఓ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కిశోర వయసులో ముఖ్యంగా నెలసరి సమయంలో పాడ్స్ ఎలా వాడాలి. ఎలా వాటిని పారవేయాలి, కడుపు నొప్పి వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి లాంటి చిన్న చిట్కాలు వాడడం, పరిశుభ్రత అనే అంశాల పైన అవగాహన కల్పించడమైనది. సీడీపీఓ శ్రీలత, సూపర్ వైజర్ నాగేశ్వరి, ఏఎన్ఎం సోమేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మరియు పార్టీ నిర్మాణ కర్త అయినటువంటి నందమూరి తారక రామారావు 101 వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పోరుమామిళ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎంపీటీసీ కలవకూరి రమణ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణి చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ సుబ్బారావు, చెన్న రాయుడు, సీతా వెంకటసుబ్బయ్య, మేడిశెట్టి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కరిముల్లా , కృష్ణ మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

## నందలూరు లో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



నందలూరు,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావికుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు మేడ విజయ శేఖర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపులేటి ప్రవీణ్, కుమార్, తాటి సుబ్బరాయుడు, మున్వర్ భాష, లక్ష్మీనరసయ్య, చామంచి పెంచలయ్య, సుబ్బరామయ్య, మాభాష, అరిగెల దినేష్, జంగం శెట్టి సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, గంధం గంగాధర్, నారపు శెట్టి శివయ్య, మోడపోతుల రాము, ఇతరులు పాల్గొన్నారు.

# విలువ రూపాయి- విక్రయం ఐదు రూపాయలు.







జమ్మలమడుగు మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండల పరిధిలోని గ్రామాలలో రెవెన్యూ స్టాంపులను వినియోగదారులు రూపాయికి కొనుక్కోవలసిన స్థానంలో 5.రూపాయలకు కొనుకుంటున్నారు. రెవెన్యూ స్టాం పే కదా అని అందరూ నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ స్టాంపులు బయట మార్కెట్లోకి ఎలా వెళుతున్నాయో అర్థం కావట్లేదు. పోస్ట్ ఆఫీస్ లకి వెళితే మనిషికి ఐదు రెవెన్యూ స్టాంపుల కన్నా ఎక్కువ ఇవ్వడం కుదరదని కరాకండిగా అధికారులు చెప్పే స్తున్నారు. మరి బయట మార్కెట్లో అమ్ముతున్న రెవెన్యూ స్టాంపులు ఎక్కడ నుండి వస్తున్నాయో ఆలోచించవలసిన అవ సరం ఎంతైనా ఉంది. స్థానికంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పోస్టల్ అధికారులు రెవెన్యూ స్టాంపులను విరివిగా అందచేస్తే బయట దుకాణాలలో రెవిన్యూ స్టాంప్ లు విరివిగా దొరకడానికి అవకాశం ఉంటుంది. తద్వారా అధిక ధరలకు అమ్మే వాళ్లు ఆలోచనలో పడతారు. లేనిపక్షంలో తప్పనిసరి పరిస్థితులలో రూపాయికి మరో రూపాయి అదనంగా అమ్మిన పరవాలేదని మరీ ఐదు రూపాయలు అమ్ముతున్నారు. ఇంత దారుణమా అని పలువురు ప్రశ్నిస్తున్న పరిస్థితి మైలవరం మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇదే తంతు నడుస్తుంది. పోస్ట్ ఆఫీస్ అధికారులు ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించి రెవెన్యూ స్టాంపుల కొరతను నియంత్రించినట్లయితే బయట మార్కెట్లో చిరు వ్యాపారులు వాటి ధరలను తగ్గించి అమ్మడానికి అవకాశం ఉంటుందని పలువురు మండలంలోని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు



మైదుకూరు. మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ జన్మదినం ఆంధ్రరాష్ట్ర తెలుగు జాతి ప్రజలకు పర్వదినమని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మంగళవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి రాము ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ పాలకుల తలలు వంచి ఆంధ్రప్రదేశ్లో నేనున్నా అంటూ పేదల పక్షాన నిలబడి టిడిపి అధికారంలోకి తీసుకొని రావడం, ప్రతి పేదవాడు కడుపు నిండా అన్నం తిన్నాడంటే ఆ నాడు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ధనపాల జగన్, బి.ఎన్ శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జన్మదినం.. ఆంధ్రులకు పర్వదినం...

మొదటిపేజీ తరువాయి

ఎంతో మంది విద్యావంతులు, యువకులు, పారిశ్రామిక వేత్తలు, ఉద్యోగస్తులు పార్టీలో చేరి ప్రజా సేవ చేశారన్నారు. అనంతరం 1983 జనవరి 7న ఎన్నికల ఫలితాల్లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని మళ్లీ బాబు ముఖ్యమంత్రి అవు తారని సంక్షేమ పథకాలు అందరికి అందుతాయన్నారు. ఎన్నికల్లో టిడిపి పార్టీకి మద్దతిచ్చిన టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

**కౌంటింగ్ వరకు సంయమనం పాటించాలి**

వచ్చే నెల 4న కౌంటింగ్ జరుగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు సంయ మనం పాటించాలని టిడిపి అభ్యర్థి రాముడు పిలుపునిచ్చారు. గత 10 రోజుల నుంచి టిడిపి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు రాబోయే రోజులు మనవేనని గుర్తు పెట్టుకోవాలన్నారు. గడిచిన 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కానీ, రాయచోటి నియోజక వర్గంలో కానీ వైసిపి నాయకులు దుర్మర్గపు చర్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. వాళ్ల దాడులకు సమాధానం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన తెలిపారు.

**మార్పు కోసం ఓటుతో సమాధానం**

2024 సాధారణ ఎన్నికల్లో మార్పు కోసం ఓటుతో ఓటర్లు సమాధానం చెప్పారని రాముడు తెలిపారు. ఇతర ప్రాంతాలు చెన్నై, బెంగ ళూరు, విదేశాలలో ఉన్న తెలుగు వారంతా కదలి మార్పు కోసం ఓట్లు వేశారన్నారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వైసిపి మద్దతు దారు లుగా మారారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగితే పోలీసులు పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసులు తీరు మార్చుకోవాల న్నారు. లక్కిరెడ్డిపల్లె మండలం



దిన్నెపాడు గ్రామంలో టిడిపి కార్యకర్తలను వైసిపి నాయకులు కొడితే పోలీసులు ఇరువురిని పోలీసు స్టేషన్ కు తీసుకొని వెళ్లారని తెలిపారు. తప్పు చేసిన వాళ్లను తీసుకొని వెళ్లకుండా దెబ్బలు తిన్న వాళ్లను స్టేషన్ కు తీసుకొని వెళ్లడం లో ఆంతర్య ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష, మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి రవీంద్రారెడ్డి, ఖాదర్ మోహిద్దీన్, ఇర్షాద్, జావిద్, ఎజాస్ కొండా భాస్కర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జయరాం రెడ్డి రమణ శీను అంజన్ రెడ్డి సురేష్ శివారెడ్డి,పెద్ద ఎత్తున మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి నాయకులు - చదిపిరాళ్ళ గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



మైలవరం మేజర్ న్యూస్: మైలవరం మండలం, పెద్ద కొమెర్ల గ్రామంలో బిజెపి నాయకులు గోవర్ధన్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.బిజెపి యువజన కార్యకర్త, వి.ఓబులేసు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ వచ్చే ప్రభుత్వం ఎన్డీఏ కూటమేనని ప్రజలు వచ్చే ప్రభుత్వంలో సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలన్న, కడప ఉక్కు కర్మాగారం నిర్మించాలన్న , ఉద్యోగ ,ఉపాధి హామీలు జరగాలన్న, జాబ్ కేలండర్ రావాలన్న తప్పకుండా ఎన్డీఏ కూటమితోనే సాధ్యం అన్నారు. జమ్మలమడుగు అభివృద్ధి పథంలో ముందుకు పోవాలంటే జమ్మలమడుగు ఎంఎల్ఏ బిజెపి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి గారితోనే సాధ్యమన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం వల్ల ఉద్యోగ ఉపాధి హామీలు లేక డిగ్రీ ,పీజీలో చదివిన యువకులు ఉపాధి హామీ కోసం ఇతర దేశాలకు కువైట్ ,సౌదీ వంటి ప్రాంతాలకు వలస వెళ్లారని రాయలసీమలో వలసలు ఆపాలంటే కేవలం ఎన్డీఏ కూటమితోనే సాధ్యమన్నారు. తప్పకుండా వచ్చే ప్రభుత్వం ఎన్డీఏ కూటమేనని ప్రజలు ఇక సంతోషంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దకొమెర్ల కార్యకర్తలు, గ్రామ ప్రజలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి మళ్లీ వైసీపీ



తొండూరు,మేజర్న్యూస్: రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం అధి కారం చేపడుతుందని వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ తొండూరు మండల పరిశీల కుడు బండి రామముని రెడ్డి ధీమా వ్య క్తం చేశారు. మంగళవారం విలేకరుల తో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు. జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షతో ఓట్లు వేశారన్నారు. మహి ళలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పూర్తి అండ దండలు అందించారని జరి గిన ఎన్నికల్లో మహిళా ఓటర్లే గెలుపు ఓటములను నిర్ణయిస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా ఓట్లు అధిక శాతం పోలయ్యాయని మహిళా ఓట్లతోనే జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని బండి రామముని రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గం ప్రజలకు వైసిపి అభ్యర్థి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేరువై పులివెందుల నియోజకవర్గ ప్రజల మద్దతు పొందా రని ఆయన పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గం నుండి లక్ష పైన భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని, అలాగే కడప పార్లమెంటు అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి మూడు లక్షల పైగా భారీ మెజార్టీతో గెలుస్తారు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి 159 సీట్లతో విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్



రామాపురం మేజర్ న్యూస్: తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచా నికి చాటిచెప్పిన మహనీయుడు నంద మూరి తారక రామారావు అని లక్కిరెడ్డి పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. రమేష్ రెడ్డి అన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తార క రామారావు 101 జయంతి సంద ర్భంగా ఆయన కేక్ కట్ చేసి సీట్లు పంచి పెట్టారు అనంతరం ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడన్నారు సినీ రంగంలో తెలు గువారి మనసులో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి రాజకీయ రంగంలో పేదవానికి కూడు, గుడ్డ అందాలనే సంకల్పంతో దేశంలోనే మొద టిసారి సంక్షేమ పాలనకు అంకురా ర్పణ చేసిన మహానాయకుడు అన్నారు నీలకంఠరావుపేటలో ఉప సర్పంచ్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆగ్రో వెంకటరా మిరెడ్డి, బంకు రామిరెడ్డి భవనం వెంకటరామిరెడ్డి చెన్నూరి అన్నయ్య చెన్నూరి బాబు గురిగింజ గుంట భాస్కర్ నాయుడు సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనద న్నారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవంతంగా జరిగేలా సెటప్ చేయడం జరిగింద న్నారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు.ప్రతి నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం ఇప్పటికే సిబ్బందిని ఏర్పాటు చేసి మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ ఏజెంట్లు, సూపర్ వైజర్లు, శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఏ చిన్నపాటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు రిటర్నింగ్ అధికారులు మధుసూదన్, వెంకటరమణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ ఆధ్వర్యంలో రిమ్స్ లో ఆహార పొట్లాలు పంపిణీ

**షోరూం హెడ్ లిసన్ సత్యన్**




కడప రూరల్, మేజర్న్యూస్: మలబార్ గ్రూప్ ప్రతి రోజు 51,000 పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయించిందని కడప మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ హెడ్ లిసన్ సత్యన్ తెలిపారు.మంగళవారం కోటిరెడ్డి కూడలి నందున్న మలబార్ గోల్డ్ షోరూం నుంచి ఆహార ప్యాకెట్లతో ఉన్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం'. అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తామని, లాంఛనంగా రిమ్స్‌లో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు, నగరాలకు విస్తరించబడుతుందని చెప్పారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపా రు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మార్కెటింగ్ హెడ్ ఇషాక్ బాషా మాట్లా డుతూ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం 'వరల్డ్ హంగర్ డే' కార్యక్రమంలో తమ వంతుగా పేదల ఆకలి తీర్చేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన మహనీయుడు ఎన్టీఆర్

**ఎన్టిఆర్ స్ఫూర్తితో పార్టీని అభివృద్ధి చేస్తాం**

**ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా వెల్లడి**



మదనపల్లె, మేజర్న్యూస్: తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, యుగపు రుషుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను మదనపల్లి పట్టణం బెంగుళూరు బస్టాండ్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల దిక్సూచి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు.అయన తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం ఆరు నెలల్లోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు.పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.అటు నటనలో,ఇటు పాలనలో తనదైన ముద్ర వేశారని,దీంతో ఆయన తెలుగువారి గుండె చప్పుడుగా మారారని కీర్తించారు. అదేవిధంగా టిడిపి పార్లమెంట్ కార్యాలయం నందు నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి ఘన నివాళులర్పిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాజహాన్ బాషా హాజరయ్యారు.అలాగే మదనపల్లి రూరల్ మండలం సిటిఎం నందు మాజీ సర్పంచ్ ప్రభు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఘన నివాళులర్పిస్తూ కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మోడెం సిద్దప్ప,ఎస్.ఏ.మస్తాన్,నాగూర్ వలి,విజయమ్మ,నాదెళ్ల విద్యా సాగర్,నవీన్ కుమార్,గుత్తికొండ త్యాగరాజు,బాబు నాయుడు,రామకృష్ణ ఆచారి,షంషీర్,రామిశెట్టి నీలకంఠ,కమలామ్రి కృష్ణ,సుధాకర్,యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం,బీడం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవీ నాయుడు,ప్రభాకర్,జంగాల వెంకటరమణ,ఖాదర్ ఖాన్,గౌతమ్ రెడ్డి,కంచెర్ల మల్లికార్జున నాయుడు,దాదు ఖాన్,జయరాం యాదవ్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడి ఊరేగింపు





జమ్మలమడుగు మేజర్ న్యూస్ : జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు మంగళవారం నారాపుర వెంకటేశ్వర స్వామిని టీటీడీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు సిబ్బంది సూర్యప్రభహనంపై పట్టణంలోని పురవీధులలో అట్టహాసంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు ముందర మహిళలు చిన్నారులు ఎంతో లయబద్ధంగా నాట్యమాడుతూ కోలాటం చేస్తూ సూపర్ లను అలరింపజేశారు. స్వామివారి ఊరేగింపులో దారి వెంపటి భక్తులు, మహిళలు టెంకాయలు కొట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యప్రభ వాహనంపై జమ్మలమడుగు పట్టణంలో వెంకటేశ్వర స్వామి ఊరేగింపు సందర్భంగా ప్రజలు భక్తులు దారి వెంబడి స్వామివారి ఊరేగింపులో పాల్గొని గోవింద నామ స్మరణ చేస్తూ ఊరేగింపు కొనసాగించారు. పట్టణ పురవీధులలో స్వామి వారి ఊరేగింపు చేసిన తరువాత నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలోని తిరువీధులలో స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రదర్శన నిర్వహించి తిరిగి ఆలయానికి చేర్చారు. ఈ ఊరేగింపులో టీటీడీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకులు, ఆలయ అధికారి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌంటింగ్ సందర్భంగా ఆంక్షలు కఠినతరం

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప కలెక్టరేట్ మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా, పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు.. శాంతి భద్రతల దృష్ట్యా ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుపేర్కొ న్నారు.మంగళవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ లో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరిం చిన రాజకీయ పార్టీల ప్రతినిధులం దరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎంలను అత్యంత సురక్షితంగా భద్రపర చడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుం దన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్ కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమై నదన్నారు.ఇప్పటికే ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్ పూర్తి చేసి కౌంటింగ్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగు తుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంతా కూడా ఎన్నికల సాధారణ/కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుం దన్నారు.పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని, అసెంబ్లీ స్థానాలకు మొదటగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు



ప్రారంభం అవుతుందన్నారు. అలాగే పార్లమెంట్ కు సంబంధించి మొదటగా ఈవిఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందన్నారు.పొలిటికల్ పార్టీల తరపున కౌంటింగ్ ఏజెంట్ల పాసుల కోసం ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఎజెంట్స్ కోసం డిఆర్వో వద్ద, ఈవిఎం ఓట్ల లెక్కింపు ఏజెంట్ల కోసం ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్ద సంప్రదించాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటల లోపు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాల న్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థి, కౌంటింగ్ ఏజెంట్ ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ సలహాదారులు, లోకల్ బాడీ మెంబర్లు, తదితర ప్రజాప్రతి నిధులకు కుడా అనుమతి లేదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు లోపలికి వచ్చిన కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు బయటికి వెళ్ళడానికి అనుమతి లేదన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా 6వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుం దన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. గతంలో నేర నేపత్యం ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులకు వారి ప్రవర్తనను అనుసరించి.. 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు ముందస్తు బైండోవర్ కేసులు, జిల్లా బహిష్కరణ, గృహ నిర్బంధం వంటి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులతో పాటు.. సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరులోని టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో టీడీపీ కడప పార్లమెంట్ తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి ఆవుల పవన్‌కుమార్ రెడ్డి, టీడీపీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధులకు రోగులకు గర్భిణీలకు పండ్లు,బ్రేడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన మంచిని, ఆయన పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జ్



తాటిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, శివారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, షబ్బీర్ హుస్సేన్, రామారావు, సుధాకర్ రెడ్డి,వేల్పుల సుబ్రమణ్యం, యామల మణికంఠ, చెన్నయ్య, చిన్నయ్య, రాంప్రసాద్,బుక్కన్న తిలక్,మన్సూర్,టీడీపీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూతందా ముఠాలోని కొందరి పేర్లు వెల్లడించిన సీఐ



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లె కేంద్రంగా భూ దందాలు, సెటిల్మెంట్లు చేస్తున్న కొందరి కుల సంఘాల నేతలు, రౌడీషీటర్ల పేర్లను పోలీసులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా టూ సీఐలు యువరాజు, శేఖర్, వల్లిబాష మాట్లాడుతూ మదనపల్లె కేంద్రంగా కొందరు కుల సంఘాల నేతలు, పాత నేరస్తులు, రౌడీలు సామాన్య ప్రజలను బెదిరించి భూ దంధాలు, సెటిల్మెంట్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడం జరిగిందని చెప్పారు. అలాంటి వారిని 22 మందిని గుర్తించి అదుపులోకి తీసుకొని మదనపల్లి టూ టౌన్ వన్టౌన్ తాలూకా పోలీస్ స్టేషన్లకు పిలిపించి తమ దైన స్టైల్ లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిం దన్నారు. ఇంకా ఇలాంటి వారి నుంచి భూ దందాలు సెటిల్మెంట్‌లో బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీసులు బైండోవర్ చేసిన వారిలో మనోహర్, చంద్రశేఖర్, వెంకటేష్, మహేష్, నరేష్, నవీన్ నాయక్, దేవేంద్ర దేవా, రూపేస్ రెడ్డి, రూపక నాయక్, హరిబాబు, గురుమూర్తి, రాజేష్, రాఘవేంద్ర, తదితరులు 22 మందిని తాసిల్దార్ ఎదుటి అబ్బాయి చేయడం జరిగిందని చెప్పారు. వీరందరి వద్ద లక్ష రూపాయల బాండ్లు రాపించుకుని ఇకపై నేరాలు చేయమని హామీ తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరోసారి ఎక్కడైనా అల్లర్లు గొడవలు దండాలు సెటిల్మెంట్లు చేస్తే వేరుపై క్రిమినల్ కేజీలతో పాటు పిడిఎఫ్లు ఓపెన్ చేసేటట్లుగా ఒప్పందం రాయించుకున్నట్లు సిఐలు ఎస్ఐలు పేర్కొన్నారు.

# రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే

## కార్యకర్తలతో బీటెక్ రవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపే ఉండి అఖండ మెజారిటీతో గెలిపించబోతున్నారని పులివెందుల తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఎన్నికల సరళి పై చర్చించారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ అభ్యర్థి గెలవబోతున్నాడు పార్టీకి ఎన్ని సీట్లు రావచ్చు తదితర అంశాలతో పాటు పులివెందుల ప్రాంతంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి సేవలందించిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని వచ్చేది మన ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం తో పాటు స్థానం కల్పిస్తానని కార్యకర్తలతో బీటెక్ రవి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు నాయకులతో ఆయన ఇష్టగోష్టిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల నాయకులు రఘునాథరెడ్డి, తొండూరు మండలం టిడిపి నాయకులు శివ మోహన్ రెడ్డి, వేంపల్లి మండల నాయకులు పులివెందుల పట్టణంలోని నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, కాశీం వల్లి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో నేడు విద్యుత్ అంతరాయం

పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని గవర్నమెంట్ హాస్పటల్ సబ్ స్టేషన్, కోతి సమాధి సబ్ స్టేషన్, కడప రోడ్డు సబ్ స్టేషన్ పరిధిలో చెట్లను తొలగిస్తున్నందున విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈఈ జగదీశ్వర్రెడ్డి, జేఈ రమేష్ లు తెలిపారు. గవర్నమెంట్ హాస్పటల్ సబ్ స్టేషన్, పార్లపల్లి రోడ్డు కోతి సమాధి సబ్ స్టేషన్ ఫీడర్ క్రింద బుధవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అలాగే కడప రోడ్డు పరిధిలో ఉన్న సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించవలసినదిగా వారు కోరారు.

## నేటి నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలో మే 29వ తేది బుధవారం నుంచి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకున్న రైతులందరూ వేరుశనగ విత్తన కాయలు తీసుకోవచ్చున న్నారు. ఇందుకోసం అన్ని ఆర్.బి.కెలలో వేరుశనగ కాయలను సరఫరా చేయడం జరిగిందన్నారు. కె-6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణీ 18046 క్వింటాళ్లు, టిసిజిఎస్ 900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 క్వింటాళ్లు జిల్లాకు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సంబేపల్లి మండలం, నారాయణరెడ్డి పల్లి రైతు భరోసా కేంద్రానికి వచ్చిన వేరుశనగ కాయలు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారులు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు వేరుశనగ విత్తన కాయల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, నాణ్యత సరిగా లేని కాయలలోడును వెంటనే వెనక్కి పంపించాలని తెలిపారు. విత్తన కాయల నాణ్యత పై రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడ దన్నారు. విత్తన కాయల నాణ్యతలో అధికారులు ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎన్టీఆర్ యుగానికి ఒక్కడు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ నందమూరి తారక రామారావు లాంటి వ్యక్తి యుగానికి ఒక్కడే మాత్రమే ఉంటారని టిడిపి నాయకులు కొనియాడారు. మంగళవారం పుల్లంపేట మండలంలో రామారావు101వ జయంతి వేడుకలను టిడిపి శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు మన ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం ఆరు నెలల్లోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టిఆర్ దేనని కొనియాడారు. కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కేసినేని నారాయణ నాయుడు,లింగుట్ల వెంకటరమణ నాయుడు, దేవరకొండ నరసింహులు, పుత్తనవారిపల్లె సర్పంచ్ సుబ్రహ్మణ్యం, బి.సి నాయకులు నర్సాపురం సుబ్బన్న, నరసాపురం శివాజీ, ప్రేమ కుమార్, నంద్యాల అనిల్, నాగరాజు యాదవ్, నరేష్, అవ్వారు రామయ్య, కోనంకి రంగయ్య, కొండంపల్లిమలి పాల్గొన్నారు.

## సైడు కాలవలో పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె దాదినాయుని తండా వద్ద సైడు కాలువలో పడి తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానికులు కాపాడారని తాలూకా ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. అనంతపురం జిల్లా నల్లచెరువుకు చెందిన రమణ (46) మండలంలోని పెంచుపాడుకు వెళ్ళాడు. తిరిగి ఇంటికి వచ్చేందుకు దాదినాయన తండా బస్ స్టాప్ వద్ద మోరి మీద కూర్చుని ఉండగా, ప్రమాదవశాత్తు సైడు కాలువలో పడి ఉండటం చూసి 108లో జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్సలు పొందుతున్నాడని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## క్రాప్‌లోన్లు సకాలంలో చెల్లించి ప్రభుత్వ రాయతీలు పొందండి

### ఏపీజీబీ మేనేజర్ కె.మంజుల

రామాపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రగతీ గ్రామీణ బ్యాంకులో రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను పొందాలని మేనేజర్ కె.మంజుల అన్నారు ప్రతి సంవత్సరం మాదిరిగానే క్రాప్‌లోన్ రెన్యువల్స్ యధావిధిగా జరుగుతున్నాయని లబ్ధిదారులు తాను తీసుకున్న పంట రుణాల తేదీని గుర్తుపెట్టుకుని సంవత్సర తేదీకి ఒకరోజు ముందుగా వడ్డీ చెల్లించాల్సి వస్తుందని ఆమె తెలిపారు పంట రుణాల చెల్లింపు గడువు తేదీని జాగ్రత్తగా చూసుకుని తేదీ కన్నా ముందు ఒకరోజు రెన్యువల్ చేయాలని రెన్యువల్ చేసే రోజు ఆదివారం కానీ రెండవ శనివారం కానీ నాలుగో శనివారం కానీ ప్రభుత్వ బ్యాంకు సెలవలను గుర్తించుకుని ఒకరోజు ముందే బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేసుకోవాలని ఆమె తెలిపారు గ్రామాల్లోని ఖాతాదారులు ఆయా గ్రామాలకు సంబంధించిన బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా విషయం తెలుసుకొని సకాలంలో చెల్లించాలని ఆమె తెలిపారు.

**ఖాతాదారులకు ఒక వరం పి.ఎం.ఎస్.బి.వై, పి.ఎం.జే.జే.వై బీమా పథకాలు**

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం మరియు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకాలు ఒక వరం లాంటివని రామాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కె.మంజుల అన్నారు బ్యాంకులో అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి 20 రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి యొజన క్రింద 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయల బీమా పొందవచ్చని ఆమె తెలిపారు ఖాతాదారులు తమ ఖాతాలో కనీస నిలువలను ఉంచుకోవాలని ఆమె తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ బి.కృష్ణారావు

రామాపురం మేజర్ న్యూస్ : రామాపురం పోలీస్ స్టేషన్లో మంగళవారం రాత్రి అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నాలుగున జరగనున్న సర్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని లక్కిరెడ్డిపల్లి సీఐ గంగనాద బాబు. ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి లకు సూచించారు. గ్రామాలలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా చట్టాన్ని అధిగమిస్తే వారిని అదుపులోకి తీసుకొని ముందు జాగ్రత్తగా వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ గంగనాద బాబు రామాపురం ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీలేరులో ఓటు హక్కును వినియోగించని వారు 44374



కె.విపల్లి మేజర్‌న్యూస్ ఈనెల 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎంపీ ఎమ్మెల్యే లలో భాగంగా పీలేరు నియోజకవర్గంలో 44374 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనలేదు. ఈ నియోజకవర్గంలో మొత్తం 23 4608 మంది ఉన్నారు అందులో 19 0 2 34 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2019 మేలో జరిగిన ఎన్నికలలో మొత్తం 22 35 84 మంది ఓటర్లు ఉండగా 17 2380 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొనగా 51204 మంది ఓటును వేయడానికి రాలేదు. ఈ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న ఓటర్లు ఉపాధి నిమిత్తం ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యరు ్ధలు తమ కార్యకర్తల ద్వారా సమాచారాన్ని సేకరించుటలో విఫలమయ్యారు అయినను నూటికి ఎనభై మంది స్వచ్ఛందంగా ఓటు వేశారు. గుర్రంకొండ మండలంలో 34777 మంది ఓటర్లు ఉండగా 29 64 6 మంది ఓటు వేశారు. కలకడ మండలంలో 27 913 మందికి గాను 23 666 మంది ఓటు వేశారు. కె.విపల్లి మండలంలో 31910 మందికి గాను 16774 మంది ఓటు వేశారు. వాయల్పాడు మండలం 36533 మందికి గాను 30579 మంది ఓటు వేశారు. కలికిరి మండలంలో 40686 మందికి గాను 32261 మంది ఓటు వేశారు. పీలేరు మండలంలో 62789 మందికి గాను 47358 మంది ఓటు వేశారు. కె.వి పల్లి మండలంలో నూటికి 89 మంది ఓటు వేయ గా పీలేరు మండలంలో నూటికి 75మంది ఓటు వినియో గించుకున్నారు.

## ఉత్తమ అలవాట్లు ఉన్నత జీవితానికి సోపానాలు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: పౌరగ్రంధాలయశాఖ ఆదేశాలమేరకు స్థానిక బాల బాలి కల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేట మున్సిపల్ హైస్కూలు నందు మంగళవారం నిర్వ హించారు.వేసవి శిక్షణ శిబరానికి 32 మంది విద్యార్థులు హాజరయ్యారు. కడపజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా విచ్చేసి వేసవి శిక్షణ శిబిరంలో నేరుపు వేప్రతి విద్యార్థి ఉత్తమ అలవాట్లు ఉన్నత జీవితానికి సోపానాలవుతాయన్నారు. పుస్తకపఠనం, డ్రాయింగ్, చెస్ కథలపోచలతో పాల్గొనడం క్యారమ్స్, ఇంగ్లీష గ్రామర్,యోగ పద్యపఠనం వంటివాటి తో పాటు సంగీతం నాట్యం స్విమ్మింగ్ వంటి అలవాట్లు చేసుకోవాలని ఇవి వారి జీవితానికి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయ ని అన్నారు. రిటైర్డ్ ౖటైమనిక దశ ఎ.ఇ వెంకటకొండయ్య విద్యార్థులకు క్విజ్ ప్రశ్నలతో ఆకట్టుకున్నారు . ఉపాధ్యాయురాలు నిర్మలజ్యోతి నీత కథలు బోధించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ హై స్కూలు సిబ్బంది రెహ్మాన్ ఖాన్, సారమ్మ లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామాపురం మేజర్‌న్యూస్: కర్నూల్- చిత్తూర్ 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ గన్సీదా వద్ద ఈ నెల 25వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో రోడ్డు ఆనుకొని ఉన్న సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తి వీరబల్లి మండలం. సాని పాయి గ్రామం. కృష్ణ వారి పల్లి కి చెందిన నూలి వెంకటరమణ అలియాస్ బుజ్జి( 47) తిరుపతి అమర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై వి.ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కరెంట్ స్తంభాల కాంట్రాక్ట్ బలరాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఆర్టికల్ ఆఫ్ చార్జెస్‌ను రద్దు చేయండి

### డీఈవోకు ఫ్యాప్టో వినతి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరు కాలేదనే కారణంగా జిల్లాలోని 163 మంది ఉపాధ్యాయులకు జారీచేసిన ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో డీఈవో ఎం.అనురాధ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం ఫ్యాప్టో జిల్లాశాఖ ఆధ్వర్యంలో డీఈవో చాంబర్లో డీఈవో ఎం.అనురాధను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరు కాలేదనే కారణంగా జిల్లావ్యాప్తంగా 163 మంది ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ను ఫ్రేమ్ చేశారని, వీరితోపాటు ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరు కాలేదని కారణంగా మరో 18 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. శిక్షణా తరగతులకు, ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులు తీవ్రమైన అనారోగ్య కారణాల చేత మాత్రమే హాజరు కాలేకపోయారని, అంతే తప్ప జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను ఉల్లంఘించాలనే ఆలోచనతో మాత్రం కాదన్నారు. తీవ్రమైన అనారోగ్య కారణాల చేత ఎన్నికల విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుల పట్ల జిల్లా అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తదుపరి చర్యలను కూడా నిలిపివేయాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులతో పాటు, మే 12, 13, 14 తేదీలలో డ్యూటీ సర్టిఫికెట్ ఇప్పించుటకు, 13వ తేదీ మధ్య రాత్రి కూడా ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రిని అందజేస్తూ విధులు నిర్వహించినందున, 14వ తేదీ కూడా రెమ్యునరేషన్ చెల్లించుటకు డీఈవో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో చక్కగా ఎన్నికల విధులు నిర్వహించిన జిల్లా కలెక్టర్ కు, అధికారులకు ఫ్యాప్టో పక్షాన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎస్.ఇలియాస్ భాష, కె.ఖాదర్ భాష, పాలెం మహేష్ బాబు, కె.రాజశేఖర్, కె.నరసింహారావు, సి.వి.రమణ, పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నందమూరి తారక రామారావు చిత్ర పటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కటింగ్ కార్య క్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లా డుతూ తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, నిరుపేద గుండెల్లో కొలువై ఉన్న దైవం, సినీ, రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించిన నట సార్వ భౌముడు నందమూరి తారకరామారావు అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత ఎన్టీఆర్ కారణజన్ముడు

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: దివం గత మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు కారణజన్ముడు, యుగ పురుషుడు అని మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఎన్టీఆర్ 101 వ జయంతిని తులసిరెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ విశిష్టమైన, విలక్షణమైన వ్యక్తిత్వం గల నాయకుడు, మాటమీద నిలబడే వాడని, తెలుగు దనానికి నిలువెత్తు నిదర్శన మన్నారు. తెలుగు చలనచిత్ర మినీలాకశంలో ఎన్టీఆర్ ధృవతార, తింటే గారెలే తినాలి, వింటే భారతమే వినాలి, చూస్తే ఎన్టీఆర్ సినిమాలే చూడాలన్నారు. రాయలసీమ సమగ్రాభి వృద్ధికి ఎన్టీఆర్ ఎంతో చేశారన్నారు. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టులు, రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం ఎన్టీఆర్ మానస పుత్రికలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి తెలుగు వాడు అంకితం కావాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అలివేలమ్మ, వేమారాజా, వేమయ్య, బాలం సుబ్బరాయుడు, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం, స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బి. కొత్తకోట నగర పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం టీడీపీ నాయకులు స్థానిక జ్యోతి బస్టాండ్‌లో ఎన్టీఆర్ చిత్రపటా నికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఎన్టీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, పార్టీ పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, టీడీపీ నాయకులు సుకుమార్, కనకంటి ప్రసాద్, డి. నారాయణ, కిట్టన్న, చాకన రాజా, కుడుం రంజిత్ కుమార్, ప్రభాకర, శిల్పా అంజి, గంజి మోహన్, రవి, ఫాజిల్, శివ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భర్త కొట్టాడని వాస్మాల్ తాగిన భార్య

మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త, భార్యను తరసు కొట్టి వేధిస్తున్నా డని వివాహిత వాస్మోల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని సోమవారం పోలీసులు తెలిపారు. పెద్దమండెం మండలం, వెలిగల్లుకు చెందిన కార్పెంటర్ రెడ్డి భాష అదే ఊరికి చెందిన జబీన్ తాజ్ ని ఏడాది క్రితం ప్రేమించి పెద్దలకు తెలియకుండా ప్రేమ పెళ్లి చేసుకున్నాడు. స్వగ్రామంలో ఉంటే సమస్యలుంటాయని అనంతపురం జిల్లా,కదిరి సమీపం లోని కొక్కంటి క్రాస్ కి వెళ్లి అద్దె ఇంట్లో ఉంటూన్నారు. భర్త రోజు కొట్టి వేధిస్తుండడంతో మనస్థాపం చెందిన ఆమె సోమవారం అలిగి పుట్టింటికి వస్తూ, మార్గమధ్యంలోని కురబల కోటలో దిగింది. అక్కడ వా స్మాల్ తీసుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి ఆమెను 1080 జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించ డంతో ప్రాణపాయంతప్పి కోలు కుంటూ ఉంటుంది. కేసు దర్యాప్తులో ఉందని ముద్దుబిడ్డ ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

# గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల గ్రంథాలయంలో జరుగు తున్న సమ్మర్ క్యాంపులో మంగళవారం గ్రంథాలయ అధికారి అఫ్రిది ఆధ్వ ర్యం లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 45 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాల బొమ్మలు వేశారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ అఫ్రిది మాట్లాడుతూ విద్యా ర్థులలోని సృజనాత్మకతను వెలికితీసేందుకే చిత్రలేఖనం పోటీలు నిర్వ హించామన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సమ్మర్ క్యాంపు చివరి రోజు బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, గఫార్, మహమ్మద్ యాసిన్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ శ్రీ శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు



కడప/చక్రాయపేట మేజర్ న్యూస్: రాయల సీమ లో ప్రసిద్ధ గాం చిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రం శ్రీశ్రీశ్రీ హను మజ్జయంతి మహోత్సవాలు నేడు 29 వ తేదీ నుంచి 1వ తేదీవరకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుం దని ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులు కావలి క్రిష్ణ తేజ , కమీషనర్ అండ్ కార్యనిర్వహణాధికారి అలవల పాటి ముకుందా రెడ్డి ఆలయ ప్రధానా ర్చకులు కేసరి స్వామి తెలిపారు. 29 బుధవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, అనుజ్ఞ , విష్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యావాచనం, రక్షా బంధన ధారణ ,ఋత్విక్ వరుణం,మృత్సం గ్రహణం,వాస్తు హోమ గోష్టి ఉంటాయని చెప్పారు 30 వతేదీ ఉదయం 9 గంటలకు వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం, ఆరాధన అగ్ని ప్రతిష్ట హోమం, మూల మంత్ర హవణం, సోమ కుంభ ఆవహన,స్నపన తిరు మంజసం, లఘు పూర్ణాహుతి, గోష్టి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని చెప్పారు సాయంత్రం త్రికాల ఆరాధన,సుందర పారాయణం, హోమం లఘు పూర్ణాహుతి గోష్టి ఉంటుంది. 31వతేదీ ఉదయం 9 గంటలకు త్రికాల ఆరాధన, చతుస్థానా ర్చన, మన్యు సూక్త హోమం, మూల మంత్ర హోమం,స్నపన తిరు మంజ సం, లఘు పూర్ణాహుతి గోష్టి ఉంటుందని అన్నారు అదేవిధంగా 1వతేదీ ఉదయం 7 గంటలకు త్రికాల ఆరాధన ,పంచ సూక్త హోమం ,మన్యు సూక్త హోమం, ఆంజనేయ స్వామి మూల మంత్ర హోమం, సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి,సోమ కుంభ ఉద్వాసన, మహా సంప్రోక్షణ, గోష్టి తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు కావున భక్తులు ఈ ఉత్సవాల్లో విరివిగా పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ములకలచెరువు,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని దివం గత మహానేత ఎన్టీఆర్ జయంతి సందర్భంగా తంబళ్లపల్లె, పెద్దతిప్ప సము ద్రం, బి కొత్తకోట, కురబలకోట, పెద్దమండ్యంలో మంగళవారం ములకల చెరువు టిడిపి కార్యాలయంలో తంబళ్లపల్లె నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమా జమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 1983లో టిడిపిని స్థాపించిన మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని సంక్షేమ పథకాలకు అద్యుడు, పథకాల సృష్టికర్త, పేదల పాలిట పెన్నిధి అని తెలుగు జాతి గౌరవాన్ని, ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. కార్యక్రమంలో తంబళ్ల పల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి,మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధ, ఆనంద్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, నారాయణస్వామి రెడ్డి,వైజి సురేంద్ర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4న ఉన్నదెవరో, ఊడేదెవరో

## ఊహల్లో ఇరు పార్టీ నాయకులు

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో రేపు నెల నాలుగవ తేదీన ఎన్నికల ఫలితాల వ్యవహారంలో ఎవరు అల్లిలో ఉంటారు ఎవరు ఉడతారో అని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠ భరితగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఇరుపార్టీలు మేమే గెలుస్తాం మేమే ఉంటాం అని అటు వైసీపీ ఇటు జనసేన ఉమ్మడి పార్టీ నాయకులు ఊహల్లో తెలియాడుతున్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఐదు మండ లాలలో జరిగిన ఎన్నికలలో ఎవరు ఏ పార్టీకి వేశారు అంతుచిక్కని పరిస్థితుల్లో ప్రజలు నాడి పట్టలేని స్థితిలో ఉన్నారని అంచనాలు, ముఖ్యంగా ఎవరు గెలిచినా ఐదు నుండి పదివేల వరకు మాత్రమే విజయాన్ని సాధిస్తారని విశ్వస నీయ సమాచారం. ముఖ్యంగా పూర్తిస్థాయిలో రైల్వేకోడూరు నియోజకవర్గంలో తాజా బెట్టింగ్ విపరీతంగా పెట్టారని పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారో ఎవరు ఓడతారో అన్న ఊహల్లో ఎవరికి వారుగా అంచనాలను వేసుకుం టున్నారు. రేపు నెల 4న రాయచోటిలో ఫలితాల తర్వాత నియోజకవర్గాన్ని ఏలేదేవరో తెలియ రానున్నది.

# జిల్లా వారసత్వ రక్షణకు విస్తృత ప్రచారం అవసరం




కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జిల్లాలో అపురూపమైన వారసత్వ సంపద ఎంతో ఉందని దాన్ని కాపాడుకోవడంలో భాగంగా ముందుగా విస్తృ తంగా ప్రచారం కల్పించనున్నట్లు భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె. చిన్నప రెడ్డి అన్నారు. ఇంటాక్ బాధ్యతలను చేపట్టి సంవత్సరం గడిచిన సందర్భంగా మంగళవారం స్థానిక గ్రాండ్ ఇన్ హోటల్లో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సంస్థ ఆధ్వ ర్యంలో చేపట్ట నున్న కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాకు అపురూప వారసత్వ సంపదగా నిలిచిన పాత కలెక్టరేట్‌ను శిథిలం కాకుండా కాపాడేం దుకు ఇంటాక్ కేంద్ర కార్యాలయం సహకారంతో చర్యలు చేపట్టినట్లు దీనికి పూర్తి స్థాయిలో జిల్లా అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలి పారు. చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలో నేటి తరానికి తెలియాల్సిన వారసత్వ సంపద ఎంతో ఉందని దాన్ని వెలికి తెచ్చి విస్తృతంగా ప్రచారం చేసి రక్షించుకోవాల్సిన అవసరాన్ని ఇంటాక్ గుర్తు చేస్తూ ఉండడం అభినందనీయం అన్నారు. వైవియు విశ్రాంత ప్రిన్సిపల్ జి. సాంబ శివారెడ్డి మాట్లాడుతూ ఇంటాక్ కార్యవర్గం చిన్నపరెడ్డి నాయకత్వంలో వేగం గా కార్యక్రమాలు చేస్తోందని, సభ్యుల సంఖ్య కార్యక్రమాలలో కూడా తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేస్తున్నదని అన్నారు. సంస్థ కోకన్వీనర్ పి వి సుబ్బారెడ్డి, పూర్వ కోకన్వీనర్ వేణుగోపాల్‌లు కూడా ప్రసంగించారు. కార్య క్రమంలో భాగంగా ఇంటాక్ సభ్యులు ఎ. వెంకట సుబ్బయ్య, బాలగొండ గంగాధర్, పి.వి. సుబ్బారెడ్డి మన చరిత నిర్వహణ, ప్రచురణ కోసం తమ వంతుగా ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇంటాక్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కొండూరు జనార్ధన రాజు, డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, యం.రాణి, వెల్లాల వెంకటేశ్వరాచారి, జ్యోజి రెడ్డి, సంజీవరెడ్డి, రాఘవేంద్ర వర్మ, బాలఎల్లారెడ్డి, పాల్గొన్నారు.

# వెలుగు పాఠశాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణంలోని అమ్మ చెరువు మిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు యుగ పురుషుడు, టిడిపి వ్యవస్థా పక అధ్యక్షులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను తంబళ్లపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రా రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వెలుగు పాఠశాలలో ఒక్కరోజు అన్నదాన కార్యక్రమానికి విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నందమూరి తారక రామారావు పాలన చేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నారా చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి సేవలు అమోఘమని కితాబు నిచ్చారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,టిడిపి నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడు, మంత్రి గిరిధర్ రెడ్డి, సురేంద్ర తుమ్మ చెట్ల వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.